# 30 వ అధ్యాయము

# ఆత్మీయ యుద్ధమును గూర్చి ఆధునిక ఇతిహాసములు - మొదటి భాగము

నేటి కాలములో ఆత్మీయ పోరాటము అను అంశము చాలా ప్రాబల్యము నొందుచున్నది. ఇందు బోధింపబడిన దంతయు దైవ లేఖనములకు విరుద్ధమైనవే. బైబిలు గ్రంథము బోధించనటువంటి ఆత్మీయ పోరాటమును గూర్చి అనేకమంది దైవ సేవకులు ప్రపంచ మంతట బోధించుచు ఆచరించవలెనని ఉపదేశించుచున్న వాస్తవమునకు దైవ ***లేఖనాధారమైన*** ఆత్మీయ పోరాటమొకటున్నది గనుక క్రైస్తవ శిష్యత్వమును బోధించు దైవ సేవకులు దానిని ఆచరించుచు బోధింపవలసి ఉన్నారు.

ఈ అధ్యాయమందును అటు తరువాతను సాతాను మరియు ఆత్మీయ పోరాటమును గూర్చి సామాన్యముగా ఉండెడి కొన్ని దురభిప్రాయములను గూర్చి నేను బోధించెదను. ***ఆధునిక ఇతిహాస కథలు సాతానును గూర్చియు మరియు ఆత్మీయ పోరాటమును*** గూర్చియు నేను రచించిన ఈ పుస్తకములో ఈ అధ్యాయములో నేను క్లుప్తముగా వివరించుచున్నాను. ఆ పుస్తకమును పూర్తిగా ఇంగ్లీషు భాషలో చదువు గోరు వారు మా వెబ్సైట్ www.shepherd serve.org.

### ఇతిహాసపు కథ : 1: "నిత్యత్వమందు గత కాలములో దేవుడు మరియు సాతాను ఒక గొప్ప పోరాటము సల్పుచున్నారు. మహా విశ్వమందు ఆ సంఘర్షణ నేటికి కూడా వారిద్దరి మధ్య రేగుచూనే యున్నది."

ఈ వృత్తాంతము బాగుగా స్థాపించబడి నట్టియు దైవ లేఖనములలో దేవునిని గూర్చి బయలు పర్చబడిన ప్రాథమిక సత్యములను - ఆయన సర్వశక్తి మంతుడు అను దానికి వ్యతిరేకముగా ఉన్నది.

***దేవునికి సమస్తము సాధ్యము*** అని యేసు మనకు తెలియ చెప్పెను (మత్తయి 19:26 చూడుము). దేవునికి అసాధ్యమైనది ***ఏదియు లేదనియు*** యిర్మియా ప్రవక్త కూడా దానిని నొక్కి వక్కాణించెను (యిర్మియా 32:17). దేవుని ప్రణాళికలను పథకములను అమలు

చేయనీయకుండా ఆపునట్టి వ్యక్తిగాని మరే యితర శక్తి గాని లేదు. (2 దినవృ 20:6; యోబు 41:10, 42:2) నన్ను పోలిన వాడెవడు.......నన్ను ఎదిరించి నాకు వ్యతిరేకముగా నిలువగల వాడెవడు? అని దేవుడు యిర్మియా ప్రవక్త ద్వారా అడుగుచున్నాడు (యిర్మియా 50:44). దాని జవాబు ఒక్కటైనను లేదు సాతాను కూడా ఎదిరించి నిలువలేడు.

పై లేఖనముల ద్వారా చెప్పబడిన విధముగా దేవుడు సర్వశక్తిమంతుడైన యెడల దేవుడు మరియు సాతాను ఇట్టి పోరాటము యందుండుట చేత ఒకవేళ దేవుడు సర్వశక్తిమంతుడు

కాడేమో తాను ప్రకటించు కొన్నట్లుగా ఒకవేళ సాతాను ఆయనపై కొద్దిపాటి విజయము పొంది ఉన్నను లేక స్వల్ప కాలము కొరకు సాతానును జయించినను దేవుడు సర్వశక్తిమంతుడు కానేరడేమో.

## సాతాను బలమును గూర్చి క్రీస్తు యొక్క వ్యాఖ్యానము

పరలోకము నుండి సాతాను పడిపోవుటను గూర్చి యేసు ఒకప్పుడు ప్రస్తావించెను. సర్వ శక్తిమంతుడైన దేవునితో పోల్చితే సాతాను బలమేమిటో తెలియబడును.

> ఆ డెబ్బదిమంది శిష్యులు సంతోషముతో తిరిగి వచ్చి ప్రభువా దయ్యములు కూడా నీ నామము వలన మాకు లోబడుచున్నవని చెప్పగా, ఆయన సాతాను ఆకాశమునుండి మెరుపు వలె పడుట చూచితిని (లూకా 10:17-18)

సర్వశక్తి మంతుడైన దేవుడు పరలోకము నుండి సాతానును వెలుపలికి బహిష్కరించినప్పుడు ***సాతాను నిలువరింపలేక పోయెను***. ***మెరుపు వలె*** పడుట అను మాటలను సామ్యమును యేసు ఉపయోగించుటలో ప్రధాన భావము అత్యంత వేగముతో సాతాను పడిపోవుటను చూపించును. అతడు పడిపోవుట ఒక ***మొలానువలె*** కాక ***మెరుపు వలె*** అతి వేగముగా పడెను. ఒక్క క్షణ కాలం సాతాను పరలోకములో ఉండెను గాని మరియొక సెకను కాలమునకు అతడు క్రిందికి పడిపోయెను.

దేవుడు అంత శీఘ్రంముగా సునాయాసముగా సాతానును వెలుపలికి బహిష్కరించినప్పుడు ఆయన సేవకులు దైవాధికారమును నొందిన వారై దయ్యములను కూడా అత్యంత తేలికగానే వెళ్ళగొట్ట గలరు. క్రీస్తుయొక్క ఆనాటి మొదటి శిష్యుల వలె చాలా మంది క్రైస్తవులు సాతాను యొక్క అనుచరులైన దయ్యముల బలమునకు గౌరవ పూర్వకమైన భయము కలిగి ఉన్నారు, గాని వారు దేవుని శక్తితో సాతాను బలము కంటే చాలా గొప్పదని వారు గుర్తెరగలేక పోవుచున్నారు. దేవుడు సృష్టికర్త అయితే సాతాను కేవలము సృష్టించబడిన ఆత్మ, అందువలన ***సర్వశక్తి మంతుడైన దేవునికి సాతాను ఎన్నటికిని సమ ఉజ్జీ కాదు.***

## ఎప్పుడును జరుగనట్టి యుద్ధము

మన చెవులకు వింతగా ఇది వినిపించవచ్చును గాని మనము గ్రహించ వలసినది ఏమనగా ***దేవుడు మరియు సాతాను ఎప్పుడు పోరాటము సల్పలేదు, సల్పరు. పోరాటము సల్పబోరు.*** అవును, వారి ప్రణాళికలు, పథకములు ఒకదానితో మరియొకటి బేధించి యున్నవి. అనగా అవి ఒకదానితో మరొకటి వ్యతిరేకముగా ఉన్నవి. రెండు గుంపుల వారు లేక వర్గముల వారు ఒకరికి మరొకరు వ్యతిరేకముగా ఉండి ఒకరి కంటే మరి ఇంకొకరు అత్యధిక బలవంతులైనప్పుడు వారి సంఘర్షణ పోరాటమనబడదు. ఒక వానపాము ఒక మహాగొప్ప ఏనుగుతో యుద్ధము చేయగలదా? సాతాను ఒక చిన్న వానపాము లాంటి వాడు తనకంటే ఎన్నోరెట్లు అత్యధిక బలసంపన్నుడైన దేవునితో యుద్ధమాడుటకు ప్రయత్నించుట ఎంత హాస్యాస్పదము. దేవునికి వ్యతిరేకముగా లేచిన ఎంతో అల్పమైన జీవియగు సాతానును వెంటనే

ఆయన పరలోకము నుండి బహిష్కరించెను. వెంటనే అత్యంత వేగవంతమైన మెరుపు వలె సాతాను పరలోకము నుండి క్రిందికి పడద్రోయబడెను. అక్కడ యుద్ధము లేదు కేవలము బహిష్కృతుడయ్యేను.

దేవుడు సర్వ శక్తిమంతుడైన యెడల తాను చేయ సంకల్పించిన దానంతటనుండి దేవునిని నిలుపుదల చేయుటకు సాతాను చాలా స్వల్పమైన అవకాశమే కలిగి ఉండును. సాతాను ఏమైనా చేయుటకు దేవుడు అతనికి అనుమతి నిచ్చిన యెడల అది దేవుని చిత్తమును నెరవేర్చుట కొరకైనదే అయ్యుండును. ఈ అంశము మీద మనము దైవ లేఖనములను ఇంకా విపులముగా పరిశీలించు చుండిన యెడల ఈ సత్యము మరింత స్పష్టముగా మనము గ్రహించగలము.

ఆశ్చర్యము కలిగించు విషయమేమంటే, సర్వాధికారియైన దేవుడు తన అనంతమైన శక్తిని, బలమును, అధికారమును సాతానుపై నిత్యత్వములో ఇంత క్రితము చూపించటమే కాదు, ఇకపై భవిష్యత్ కాలములో కూడ అది చూపించబడును. ప్రకటన గ్రంథములో మనము చదువుచున్నట్లు ఒకే **ఒక దేవతూత** సాతానును బంధించి వేయి సంవత్సరముల వరకు అతడిని సంకెళ్ళల్లో కట్టి అంతులేని అగాధములో పడవేసెను (ప్రకటన 20:1-3). భవిష్యత్తులో జరగబోవు ఈ సంభవము దేవునికిని, సాతానుకు మధ్య జరుగు పోరాటమని భావింప రాదు. సాతానును పరలోకము నుండి బహిష్కరించి క్రిందికి పడద్రోయుటయే యుద్ధమని తలంపవచ్చును. దేవదూత సాతానును బంధించి అగాధములో పడవేసి అక్కడ అతనిని బంధకములో ఉంచినప్పుడు ఆ బంధకములను తెంపలేని బలహీనుడుగా సాతాను ఉండెను. దేవుని ఉద్దేశ్యము ఎప్పుడు నెరవేర్చ బడవలసినదో అప్పుడు మాత్రమే సాతాను ఆ అంతులేని అగాధములోని బంధకముల నుండి విడుదల చేయబడును (ప్రకటన 20:7-9)

## భవిష్యత్తులో "పరలోకమందు జరగబోవు" యుద్ధము ఏమై యున్నది?

దేవునికిని సాతానుకు మధ్య యుద్ధ మేదియు ఇంతకు ముందు జరిగి యుండలేదు. జరుగుట లేదు, జరగబోదు అని మనము చదువుచున్నప్పుడు ప్రకటన గ్రంథములో పరలోకమందు జరగబోయే ఆ పోరాటములో సాతానును గూర్చి ఎందుకు ఉదహరింపబడెను (ప్రకటన 12:7-9)? అది ఒక ప్రశ్న అయినప్పటికిని దానికి సులభముగానే ప్రత్యుత్తరమియ్య వచ్చును.

మనము జాగ్రత్తగా గమనించిన యెడల ఈ పోరాటము **మిఖాయేలు అతని యొక్క దూతలకును మరియు సాతాను అతని యొక్క దూతలకు** మధ్య జరుగుచున్నదని గమనించగలము. ఈ యుద్ధములో దేవుడు కూడా పాల్గొని ఉన్నట్లు వ్రాయబడలేదు. అందుచేత ఈ సంఘర్షణ ఒక యుద్ధముగా పోల్చి చెప్పలేదు. ఎందుకనగా సర్వ శక్తిమంతుడైన దేవుడు చాలా సులభముగా తన్ను వ్యతిరేకించు తక్కువ బలము గల వారిని అణిచివేయునని ఇంత క్రితమే చూచితిమి. మిఖాయేలు మరియు అతని దూతలు సర్వశక్తి కలిగిన వారు కాదు. అయితే కొంత కాలము వరకు సాతాను దూతలకును దేవుని దూతలకును సంఘర్షణ కలుగుచుండెను. అయినప్పటికిని మిఖాయేలు అతని దూతలు సాతాను అతని అనుచర

గణమును జయింపగలిగిరి. దేవుడు వ్యక్తిగతముగా ఈ యుద్ధములో జోక్యము కలిగించుకొనక కేవలము తన దూతలకే ఈ పోరాటము అప్పగించెను. దేవుడు సర్వజ్ఞుడు గనుక తమ దూతలు ఈ యుద్ధమును సునాయాసముగా గెలుచుదురని ఎరిగి ఉండెను. అందువలననే వ్యక్తిగతముగా ఆయన ఈ యుద్ధమందు పాల్గొనలేదు.

యెహోషువ దినములలోనే దేవుడు దుర్మార్గులైన కనాను జాతుల వారిని సులభముగాను త్వరితముగాను నశింపజేసిడి ఉండెడి వారు. అయితే కనాను జాతి వారిని జయించు బాధ్యత ఇశ్రాయేలు ప్రజలకు విడిచి పెట్టెను. సునాయాసముగా ఎక్కువ ప్రయత్నము లేకుండగానే కొన్ని క్షణములలోనే కనాను జాతుల వారిని దేవుడు నశింపజేసి ఉండెడివారు. కాని అనేక నెలలు కష్టపడి పోరాడు నట్టి క్రియ ఇశ్రాయేలీయులకు ఆయన అప్పగించెను. ఎందుకనగా కనాను జాతుల వారితో పోరాడుటకు ఇశ్రాయేల ప్రజలకు సంఖ్యా బలము కంటే విశ్వాసమే అత్యంత ప్రాముఖ్యమైనది. భవిష్యత్తులో జరగబోవు యుద్ధమందు కూడా ఈ కారణము చేతనే దేవుడు వ్యక్తిగతముగా పోరాటములో పాల్గొనక తన దూతలకే వదలి వేసెను. బైబిలు ఒకవేళ ఈ మర్మమును తెలుపక పోవచ్చును.

పరలోకములో మిఖాయేలు అతని దూతలకును, సాతాను అతని దూతలకును ఎప్పుడో ఒకప్పుడు యుద్ధము జరుగును. ఈకారణమును బట్టి దేవుడు సర్వ శక్తిమంతుడు అవునా, కాదా అను ఆలోచన మనకు అప్రస్తుతము. ఇశ్రాయేలీయుల పోరాటములన్నిటిలో కనానులో కొన్ని పర్యాయములు దేవుడు తన ప్రజలు శత్రువుల చేతిలో ఓడిపోవుటకు వదలి వేయుటను బట్టి దేవుడు సర్వ శక్తిమంతుడు కాడని చెప్పజాలము.

## సిలువపై యేసును సాతాను ఓడించ లేదా?

దేవునికి, సాతానుకు మధ్య జరిగిన యుద్ధములను గూర్చిన ఇతిహాసమును గూర్చి వివరించుట ముగించి జన సామాన్యములో ఇప్పుడున్న మాటలను చూచిన యెడల **సిలువపై యేసు ఆ సాతానును ఓడించెను**, అని చెప్పుకొనుట కద్దు. సిలువపై యేసు సాతానును **ఓడించెనని** లేఖనములలో ఎక్కడను చెప్పబడలేదు.

యేసు సాతానును ***ఓడించెను*** అని చెప్పుట ద్వారా యేసు మరియు సాతాను పోరాటములో ఉన్నారనియు, దేవుడు సర్వ శక్తిమంతుడుగా కాక సాతాను దేవుని అధికారము క్రింద పూర్తిగా అధికారము లేనివాడుగా అగుపించుచున్నది. కల్వరిలో యేసు తన ప్రాణము లేక జీవము అర్పించుట వలన సాతానుకు ఏమి సంభవించెనో అనేక విధములుగా బైబిలు వివరణలలో చూడగలము. ఉదాహరణకు లేఖనము చెప్పునది తన మరణముద్వారా "మరణము యొక్క బలము గల వానిని అనగా అపవాదిని బలము లేనివానిగా యేసు చేసెను" (హెబ్రీ 1:14-15).

యేసు సాతానును ఎంత వరకు బలము లేనివానిగా చేసెను? నేడు సాతాను బలము లేని వానివలె కనబడుట లేదు అది తేటతెల్లము అవుతోంది లేకపోతే అపొస్తలుడైన యోహాను తన పత్రికలో "లోకమంతయు దుష్టునికి లోబడి యున్నది" (1 యోహాను 5:19)

అని నొక్కి వక్కాణించి వ్రాసివుండేవాడుకాదు. హెబ్రీ 1:14-15 ప్రకారము సాతాను **మరణము యొక్క బలము** విషయములో బలహీనుడుగా చేయబడెను. దాని అర్ధమేమి?

మరణమును గూర్చి దైవలేఖనము మూడు విధములుగా తెలుపుచున్నది. ***ఆత్మీయ మరణము, భౌతిక మరణము మరియు రెండవ మరణము***.

ఇంతకు ముందు అధ్యాయములో చూచినట్లు ఈ **రెండవ మరణము (నిత్య మరణము)** (ప్రకటన 2:22, 20:6,14; 21:8) వచనములలో ఉదహరింపబడినది. ఈ సమయములోనే అవిశ్వాసులైన వారు మండుచున్న అగ్ని గుండములో పడద్రోయ బడుదురు.

ఒకని ఆత్మ అతని శరీరమును విడిచి వెళ్ళిపోవుట వలన శరీరము అచేతనమయి పోవును. ఇది ***భౌతిక మరణము***.

***ఆత్మీయ మరణము*** గూర్చి వివరించునప్పుడు మనుష్యులలోని ఆత్మ పరిశుద్ధాత్మ ద్వారా తిరిగి నూతనముగా జన్మింపకుండుట వలన ఉండు పరిస్థితి. ఆత్మీయముగా మృతుడైన ఒక వ్యక్తి యందలి అతని ఆత్మ దేవునినుండి వేరుచేయబడి యున్నది. ఆ ఆత్మ పాప స్వభావము చేత నిండియున్నది. సాతానుకు విజ్జోడుగా అతనితో చాలా మట్టుకు కలసి పోయినదై యుండెను. (ఎఫెసీ 2:1-3) ఆత్మీయముగా మృత తుల్యుడైన ఒక మనుష్యుని యొక్క ఆత్మీయ స్థితిని మనకు స్పష్టము చేయుచున్నది.

> మీ అపరాధములన చేతను పాపముల చేతను మీరు చచ్చిన వారై యుండగా ఆయన మిమ్మును క్రీస్తులో కూడా బ్రదికించెను. మీరు వాటిని చేయుచు, వాయు మండల సంబంధమైన అధిపతిని, అనగా అవిధేయులైన వారిని ఇప్పుడు ప్రేరేపించు శక్తికి అధిపతిని అనుసరించు, ఈ ప్రపంచ ధర్మము చొప్పున మునుపు నడుచు కొంటిరి. వారితో కలిసి మనమందరమును శరీరము యొక్కయు, మనసు యొక్కయు కోరికలను నెరవేర్చు కొనుచు మన శరీర ఆశలను అనుసరించి మునుపు ప్రవర్తించుచు, కడమ వారి వలెనే స్వభావ సిద్ధముగా దైవోగ్రతకు పాత్రులమై యుంటిమి(ఎఫెసీ 2:1-3)

ఎఫెసులోని క్రైస్తవులు తమ పాపముల చేతను, అపరాధముల చేతను **మృతి చెంది** యున్నారని పౌలు వ్రాసెను. భౌతిక మరణమును గూర్చి ఆయన భౌతికముగా బ్రదికియున్న వారికి ఆయన వ్రాయుచున్నాడని స్పష్టమగుచున్నది. అందువలన ***ఆత్మీయముగా వారు మరణించి యున్నారని*** మాత్రము వ్రాయుచున్నాడు.

ఆత్మీయముగా వారిని మృతినొందింపచేసేది ఏమి? అవి వారి "పాపములు, వారి అపరాధములు." ఆదామునకు దేవుడు ఏమి చెప్పెనో జ్ఞాపకము చేసుకొందుము అతడు దేవునికి అవిధేయుడైనప్పుడు అదాము మరణించునని పలికెను ( ఆది 2:17). దేవుడు భౌతిక మరణమును గూర్చి మాట్లాడుచుండుట లేదుగాని, ఆత్మీయ మరణమును గూర్చియే మాట్లాడుచున్నాడు. నిషేధించబడిన పండును తినిన వెంటనే ఆదాము భౌతికముగా

మరణించలేదు. అయితే అతడు ఆత్మీయముగానే ఆ దినమున మరణించెను అయితే కొన్ని వందల సంవత్సరముల తర్వాత భౌతికముగా మృతి నొందెను.

పౌలు ఎఫెసీయులకు వ్రాయుచు ఆత్మీయముగా వారు తమ పాపముల యందును, అపరాధముల యందును మరణించి వాటిని అభ్యసించుట వలనను వానియందు నడుచుకొనుట వలనను, ఈ "లోకమును అనుసరించి" ప్రవర్తించుట వలన(అనగా నలుగురు మనుష్యులు ఏమి చెబితే ఆ ప్రకారము చేయుట) "వాయు మండల సంబంధమైన అధిపతిని" అనుసరించి వారు ప్రవర్తించుట వలన వారు ఆత్మీయముగా మృతి చెందిరి.

ఈ "వాయు మండల సంబంధమైన ఈ అధిపతి ఎవరు?" అతను సాతానే అంతరిక్షమందున్న లేక ఆకాశ మండల మందున్న కోట్ల కొలది దురాత్మల సమూహములకు తన అంధకార సంబంధమైన రాజ్యాధికారముతో వారిపై సర్వ సైన్యాధ్యక్షుడుగా పనిచేయుచు ఉన్నాడు. ఎఫెసీ పత్రికలోని మరియొక భాగమందు ఈ దురాత్మలలో ఉన్న అనేక తరగతులను గూర్చి వ్రాయబడి ఉన్నారు (ఎఫెసీ 6:12).

"అవిధేయులైన కుమారుల మధ్య పనిచేయుచున్న ఆత్మ" ఈ చీకటి సంబంధమైన అధిపతి అని పౌలు చెప్పుచున్నాడు. అనగా "అవిశ్వాసులైన వారికి" అధిపతిగాను మరియు వారి యొక్క స్వభావమంతయు పాప భూయిష్టమైనదని గట్టిగా నొక్కి చెప్పుచున్నాడు. వారు "ఉగ్రత యొక్క కుమారులని ***వారి నైజమును***" గూర్చి పౌలు వేరొక చోట వ్రాయుచున్నాడు (ఎఫెసీ 2:3) సాతాను ఇట్టి వారి మధ్య పనిచేయుచున్నాడు అని చెబుతున్నాడు.

## తండ్రియైన అపవాది

రక్షణ నొందని ప్రజలు వారు గ్రహించినను, గ్రహించక పోయినను సాతానుడిని వెంబడిస్తూ చీకటి  రాజ్యములో వారు అతని సభ్యులుగా ఉన్నారు. ఆత్మీయులుగా మృతి చెందిన వారి ఆత్మలలో చెడు సంబంధమైన స్వార్ధ పూరితమైన సాతానీయ స్వభావము వారి యందు నివసించుచున్నది. వాస్తవమునకు సాతానే వారి ప్రభువును, వారి తండ్రియును అయ్యి ఉన్నాడు. అందువలననే యేసు రక్షణ స్థితిలో లేని ఆనాటి మత నాయకులను "మీరు మీ తండ్రియగు అపవాది సంబంధులు మీ తండ్రి దురాశలు నెరవేర్చ గోరుచున్నారు" (యోహాను 8:44).

తిరిగి జన్మింపని ఒక వ్యక్తి యొక్క నిరాశకరమైన ఆత్మీయ చిత్రపటమిది! అతడు భౌతికముగా జీవించి నడచుచు ఆత్మీయముగా మృతి చెందియున్నాడు. సాతానీయ స్వభావము చేత పూర్తిగా నింపబడి యున్నాడు. అయితే భౌతికముగా తాను ఎదుర్కొన బోవు మరణముకు బహుశా భయకంపితుడగుచున్నాడు. ఒకవేళ అతడు గ్రహించినను గ్రహింపక పోయినను ఒకానొక దినము తానొక భయంకరమైన గొప్ప మరణమును అనగా నిత్య మరణము అనగా నిత్యము మండుచు ఉండు అగ్ని గుండములోనికి పడద్రోయబడు చున్నాడు.

పాప మానవజాతి యావత్తును దేవుని మహోగ్రత యొక్క వివిధ రూపములే ఈ ఆత్మీయ మరణము భౌతిక మరణము నిత్య మరణమని, ఈ ప్రాముఖ్యమైన సంగతిని

గ్రహించవలెను. ఈ మరణములన్నిటికి మూల కారకుడు సాతానే అని మనము గ్రహింప వలెను. "చీకటిని ప్రేమించు" వారందరిపైన చీకటి రాజ్యాధి పతియగు సాతాను వారిపై ఏలుబడి చేయుటకు దేవుడు సాతానుకు అనుమతించెను (యోహాను 3:19). "నాకు విధేయులు కాని వారిని నీవు చెరపట్టి నీ వ్యక్తి అధికారము క్రింద వారిని ఉంచుకొనవచ్చునని" దేవుడు సాతానుతో చెప్పెను. దేవునికి వ్యతిరేకముగా ఎదిరించి తిరుగుబాటుచేసిన మానవులను దేవుని ఉగ్రత వారిపై చూపు సాధనముగా సాతాను దేవుని చేతిలో పనిముట్టుగా ఉండెను. ఎందుకనగా అందరు పాపముచేసిరి, అందరు సాతాను అధికారము క్రిందనుండిరి సాతాను నైజము స్వభావముతో వారి ఆత్మలు నిండి ఉండి సాతాను ఇష్టము లేక చిత్తము గ్రహించుటకు వాడి చెరలో బందీలుగా ఉండిరి (2 తిమోతి 2:26).

## చెరనుండి విడిపించు విమోచన క్రయధనము

మానవ జాతి పట్ల దేవుడు దయామయుడై ఆయన కనికరము దయను బట్టి ఏ ఒక్క వ్యక్తి అయినను దయనీయమైన ఇట్టి దుస్థితి నందు ఉండుట దేవుని చిత్తము కాదు, అందుకు దేవునికి స్తోత్రములు. దైవ న్యాయమునకు సంపూర్ణమైన సంతృప్తిని శాంతిని కలిగించునట్లు యేసు పాప మానవులందరి బదులుగా మరణము నొందెను. క్రీస్తును విశ్వసించు వారందరు ఈ ఆత్మీయ మరణమును తప్పించుకొని వారు ఇంకెంత మాత్రమును దేవుని ఉగ్రత క్రింద లేరు గనుక సాతాను చెరనుండియు విడుదల పొందగలిగిన వారై యున్నారు. మనము ప్రభువైన యేసును నమ్మినప్పుడు పరిశుద్ధాత్మ మన అంతరంగములోనికి వచ్చి మన ఆత్మలోని సాతానీయ నైజమును స్వభావమును సంపూర్ణముగా తుడిచి వేయును. మన ఆత్మలు తిరిగి జన్మించుటకు సానుకూలత ఏర్పరచును (యోహాను 3:1-16) మరియు మన దైవ స్వభావములో పాలివారమై దేవుని యందు ఆయన నైజమును పొంద గలుగునట్లు మనకు అవకాశము అనుమతి కలుగ జేయును (2 పేతురు 1:4).

మనము మన మొదటి ప్రశ్న ఆలోచించుదము. హెబ్రీయుల పత్రిక వ్రాసిన గ్రంథకర్త "యేసు తన మరణము ద్వారా మరణము యొక్క బలము గలవానిని అనగా అపవాదిని బలహీనునుగా చేసెను" అని వ్రాశాడు, అనగా రక్షణ పొందని ప్రతివ్యక్తి **ఆత్మీయులుగా** మృతి చెంది సాతాను బంధకములో ఉన్నాడు. యేసు తన మరణము ద్వారా ఆత్మీయ మరణ బంధకములలో ఉన్న సాతాను ఆధీనములోని వారి ఆత్మలను ఆయన విడుదల చేసి క్రీస్తు నందును వారిని ఆత్మీయముగా తిరిగి బ్రదికించుటకు మన పాపముల కొరకు విమోచన క్రయధనమును క్రీస్తు చెల్లించి వారిని విడుదల చేసెను.

మనము ఇక ఏ మాత్రమును సాతాను ఆధీనములోను పరిపాలన క్రిందను లేము మరియు **ఆత్మీయ మరణము** నుండి క్రీస్తునందు జీవములోనికి లేపబడి ఉన్నాము. గనుక మనమిక భౌతిక మరణమునకు ఏ మాత్రము భయపడు వారము కాము గాని మహిమాన్వితమైన నిత్య జీవ స్వాస్థము కొరకు ఎదురుచూచుచున్నాము. యేసుక్రీస్తు ద్వారా నిత్య మరణమైన రెండవ మరణమునుండి విడుదల చేయబడి నిత్యాగ్ని గుండము నుండి రక్షించబడితిమి.

సిలువపై యేసు సాతానును ***ఓడించెనా?*** లేదు, ఎందుకనగా సాతానుకును యేసుకును మధ్య యుద్ధమేమి జరుగ లేదు. సాతాను యొక్క బలమును యేసు విడిచివేసి ఆత్మీయ మరణము యొక్క అధికారము బలము సాతాను చేతులలో నుండి కొట్టి వేసెను. పాపము యొక్క చెరలో నున్న రక్షణ పొందనివారు అనగా ఇంకను యేసును నమ్మని వారు ఆత్మీయ మరణమునకు అధికారము గలిగిన సాతాను చేతిలోనే ఉన్నారు. అయితే క్రీస్తును విశ్వసించి క్రీస్తునందున్న వారు సాతాను బలము అధికారము వారిపై చూపలేనట్లుగా సాతాను బలమును యేసు విరిచి వేసెను. అందుచేత సాతాను వారిపై అధికారము బలము లేనివాడుగా ఉండెను.

## నిరాయుధునిగా చేసి బలము కొట్టివేయుట

భక్తుడైన పౌలు యొక్క మాటలను అనుసరించి (కొలస్స 2:13-15) ఆయన ప్రధానులను, అధికారులను నిరాయుధులనుగా చేసి అను మాటలలో యేసు ఏవిధముగా సాతాను బలమును శక్తిని కొట్టి వేసెనో చూతుము:

> మీరు మీ అపరాధములు చేతను, పాపముల చేతను(అత్మీయముగా) చచ్చిన వారై యుండగా దేవుడు క్రీస్తునందు మిమ్మును ఆయనలో కూడా బ్రదికించెను. మన అపరాధములను ఆయన క్షమించి దేవుడు వ్రాతరూపకమైన ఆజ్ఞల వలన మన మీద ఋణముగాను మనకు విరోధముగానుండిన పత్రమును మేకులతో సిలువకు కొట్టి దాని మీది చేవ్రాతను తుడిచి వేసి మనకు అడ్డము లేకుండ దానిని ఎత్తివేసి మన అపరాధములన్నిటిని క్షమించి ఆయనతో కూడా మిమ్మును జీవింప చేసెను ***ఆయన ప్రధానులను అధికారులను నిరాయుధులనుగా చేసి సిలువ చేత జయోత్సవముతో వారిని పట్టి తెచ్చి బాహాటముగా వేడుకకు కనుపరచెను.***

అలంకార సంబంధమైన పదజాలముతో పౌలు ఈ సన్నివేశమును వివరించుచున్నాడు. మొదటి భాగములో మన అపరాధమును "ఋణ పత్రముగా" సరిపోల్చి యున్నాడు. మనము ఏమి చెల్లింపలేక పోతిమో దానిని యేసు చెల్లించెను. మన పాప ఋణ భారమును ఆయన తనపై వేసుకొని సిలువపై మోసెను.

రెండవ భాగములో భూరాజులు తమ శత్రు రాజులను అధిపతులను ఓడించినప్పుడు ఓడింపబడిన శత్రు రాజులను వస్త్ర హీనులుగా చేసి వారి విజయోత్సవు ప్రదర్శనలో ఆ పుర వీధులలో వారిని, వారి యుద్ధాయుధములను నగ్నముగా చేసి ఊరేగించెడి వాడు. గనుక "అధికారులను ప్రధానులను" యేసు తన మరణము ద్వారా వారిపై విజయము పొంది ఆయన విజయోత్సవపు ఊరేగింపులో ఇప్పటి వరకు అవిధేయులై తిరుగుబాటుచేయు మనుష్యులను ప్రేరేపించి నడిపించిన అధమశ్రేణి దుష్టాత్మలను చెరగా పట్టుకొని ఊరేగించెను.

ఈ వాక్య భాగమునుసరించి సాతానుపై యేసు ***విజయ మొందినాడని***

చెప్పగలము గదా? ఈ భాగములో రూపకాలంకారపు కథనములో పౌలు వ్రాయుచున్నాడు. మనము బైబిలు ప్రకారమైన వివరణము అనెడి అధ్యాయంలో చదివినట్లుగా ప్రతి ఉపమేయము కొన్ని సమీప పోలికలు కలిగియుండును.

కొలస్స 2:13-15లో వ్రాయబడిన రూపకాలంకారము గురించి మనం జాగ్రత్త గా ఆలోచించవలెను. అది మన పాపములన్నీ వ్రాయబడి సిలువకు కొట్టిన నిజమైన "ఋణ పత్రము" కాదు. ఇది యేసు సిలువపై చేసిన కార్యమును సూచన ప్రాయముగా తెలియ జేయుచున్నది.

అలాగుననే దుర్మార్గులైన మనుష్యుల యొక్క జీవితములను ప్రేరేపించు దురాత్మలు యేసు చేత ప్రేరేపించబడి వారా యుద్ధాయుదములన్నిటిని బహిరంగముగా వేడుకకు యేసు కనుపరిచెను అనునది కూడా పూసకాలంకార భాషయే. యేసు మన కొరకు సంపూర్తి చేసిన కార్యమును గూర్చి కూడా పౌలు రూపకాలంకార భాషనే ఉపయోగించెను. మన దుర్మార్గ గుణములు లక్షణములు ఏ దురాత్మ వలన ప్రేరేపించ బడుచున్నవో మనము ఇంత వరకును వాటి చెరలో ఉన్నాము. అయితే సిలువలో యేసు చేసిన కార్యమును మనము విశ్వసించుట వలన మన పాపపు చెరనుండి యేసు మనలను విడిపించెను. అక్షరార్ధముగా యేసు ఈ దురాత్మలతో యుద్ధము చేయలేదు గాని దేవుని నీతి మత్త్వము వలన ఆయన అనుమతి పొందివున్నంత మాత్రవే **మనలను** వాటి అధికారము క్రింద ఉంచుకొనెను. వారి "ఆయుధములన్నియు" కేవలము మనవైపునకే గురిపెట్టబడెను, గాని యేసు వైపునకు కాదు. యేసు వారిని "నిరాయుధులను" చేసి ఆ దురాత్మలు మనలను ఏమాత్రమును వారి స్వాధీనము క్రింద ఉండకుండా విడుదల చేసెను.

సాతానుకును, యేసుకును మధ్య దీర్ఘకాలపు పోరాటము యుగముల తరబడి జరిగినట్లును చివరకు సాతాను వాని దురాత్మలను యేసు సిలువపై ఓడించినట్లును మనము భావించరాదు. ఒకవేళ సాతానును ఓడించి అతనిపై యేసు జయమొందెను అని తలంచినప్పుడు యేసు తన కొరకు గాక **మన నిమిత్తమే** సాతానును ఓడించి జయమొందెను.

ఒకప్పుడు మా ఆవరణలోని ఒక కుక్కపిల్లను నేను బాగా తరుము చుంటిని ఎందుకనగా అది మాటి మాటికి మా చిన్ని కుమార్తెను బాగా భయపెట్టుచుండెను. దానిని తరిమి వేయుట వలన దానిపై **జయము పొందితినని** నేను చెప్పవచ్చు, కాని ఆ కుక్కపిల్ల నన్ను ఏ మాత్రము బెదిరించలేదు అయితే అది నా చిన్ని కుమార్తెను బెదిరించు చుండెను. యేసు మరియు సాతానును గురించి ఈ విధముగానే అర్థము చేసుకొనవచ్చును. తనను ఏ మాత్రము ఇబ్బంది పెట్టుట గాని తొందర పెట్టుట గాని చేయని సాతాను అను కుక్కను యేసు అది మనలను భయపెట్టు చుండుట చేత దానిని యేసు మన కొరకు తరిమి వేసెను.

ఈ సాతాను కుక్కను యేసు ఏట్లు తరిమి వేసెను? మన పాపముల యొక్కయు అపరాధముల యొక్కయు శిక్షను ఆయన మన నిమిత్తము భరించి దేవుని యెదుట మన అపరాధముల యొక్క శిక్షనుండి మనలను విడిపించెను. ఈ లాగు యేసు దేవుని ఉగ్రతనుండి

మనలను తప్పించెను. నీతిగల దేవుని అనుమతితోనే దేవునిని ఎదిరించి తిరుగు బాటు దారులైన మనుష్యులను క్రీస్తు నందలి విశ్వాసములోనికి వారు వచ్చిన పిమ్మట ఎంత మాత్రమును ఈ దురాత్మలు వారిని దాసత్వములోనికి ఈడ్చుకొని పోజాలరు. అందును బట్టి దేవునికి స్తోత్రములు.

ఇప్పుడు దీనికి సంబంధించిన ఇతిహాసపు కథను ఈ దిగువ వచ్చు అధ్యాయములో పరిశీలింతుము.

**ఇతిహాసపు కథ - 2 : "దేవుని దూతలకును, సాతాను దూతలకును ఆత్మ సంబంధమైన విభాగములో ఎల్లప్పుడు పోరాటములు జరుగుచు ఉండును. మన ఆత్మీయ జీవితపు పోరాటము ఈ పై చెప్పిన రెండు పోరాటముల యొక్క ఫలితమే నిర్ణయాత్మకము కావచ్చును.**

ప్రకటన గ్రంథములో మిఖాయేలు అతని దూతలకును, సాతాను అతని దూతలకును పరలోకములో ఒకానొక దినమున యుద్ధము జరుగునని మనము ఇంత క్రితము నేర్చుకొంటిమి అయితే దానియేలు గ్రంథము 10 వ అధ్యాయములో మరియొక యుద్ధము దూతల మధ్య జరుగుచున్నదని మనము లేఖనముల యందు గమనించుచున్నాము.[85]

పర్షియా రాజైన కోరేషు పాలనలో దానియేలు 3 వారములు కన్నీరు విడుచుచు వుండెనని దానియేలు చెప్పుచున్నాడు. టైగ్రీస్ అనునది ఒడ్డున ఒక దేవదూత కనబడి తెలియపరిచిన సమాచారమును బట్టి ఇశ్రాయేలీయుల భవిష్యత్తును గూర్చిన సమాచారము తెలియబరచు ఉద్దేశ్యముతో దేవదూత అతనికి కనబడెను. దీని ముందరి అధ్యాయములో దానియేలు కాలాంతపు సూచనలు మరియు రాకడలో పైకెత్తబడుటను గూర్చియు దానియేలు చెప్పు దానిని మనము చదివి యుంటిమి. వారి ఇరువురి సంభాషణలో పేరులేని ఒక దేవదూత దానియేలుతో ఈలాగు చెప్పెను:

అప్పుడతడు దానియేలూ, భయపడకుము, నీవు తెలుసుకొనవలెనని
నీమనస్సును అప్పగించి, దేవుని యెదుట నిన్ను తగ్గించుకొనిన ఆ

---

[85] కొంతమంది ప్రజల యొక్క అభ్యంతరములకు సమాధానము ఇలాగు చెప్పబడెను. ఒకటి యూదా పత్రికలో మోషే శరీరమును గూర్చి మిఖాయేలుకును, సాతానుకు మధ్య ఒక వివాదము ఏర్పడెను. అయితే అక్కడ యుద్ధము జరిగినట్లుగా ఏమి వ్రాయబడలేదు. యూదా వ్రాయుచు మిఖాయేలు సాతానును దూషించుటకు తెగించక అతని మీదికి వచ్చు తీర్పును గూర్చి చెప్పుచు 'ప్రభువు నిన్ను గద్దించును గాక' అనెను (యూదా 1:9). ఎలీషా చుట్టు అతడున్న దోత్‌నాన్ పట్టణము చుట్టును సిరియనుల సేనలు చుట్టి ముట్టినప్పుడు ఎలీషా, తన సేవకుని (తరువాయి భాగం పక్క పేజీ లో చూడుము) కన్నులు తెరువుమని దేవునికి ప్రార్థన చేసెను (2రాజులు 6:15-17). తదనంతరము ఎలీషా సేవకుడు వారి చుట్టూ అగ్ని రథములు, గుర్రములు ఉండుట చూచెను. దీనిని బట్టి మనము గ్రహించునది ఏమనగా ఆత్మీయ ప్రపంచములో దేవుదూతలు ఒక మహాసైన్యము వలె ఆయన ప్రజల చుట్టును సేవకుల చుట్టును ఎల్లప్పుడును ఆవరించి ఉండును. ఏది ఏమైనప్పటికిని సాతాను దూతలతో దేవుని దూతలు యుద్ధము చేయుటలో నిమగ్నమై యుందురని మనము తలంచరాదు. దేవుదూతలు ఆయా సమయముల యందు దుష్టులైన మానవులను శిక్షించుటకు దేవుని ఉగ్రతను అమలు పర్చుటకు ఉపయోగించు కొనబడుదురు (2రాజులు 19:35)లో ఒక దేవదూత కొన్ని వేలమంది సైనికులను సంహరించునట్లు మనము చదువగలము.

మొదటి దినము మొదలుకొని నీవు చెప్పిన మాటలు వినబడినది గనుక నీ మాటలను బట్టి నేను వచ్చితిని **పారశీకుల రాజ్యాధిపతి** ఇరువది యొక్క దినములు నన్ను ఎదిరించెను. ఇంకా పారశీకుల రాజుల సముఖమున నేను నిలుచుండగా **ప్రధానాధిపతులలో మిఖాయేలు అను నొకడు నాకు సహాయము చేయవచ్చెను.**

మూడు వారముల క్రిందటనే తన ప్రార్ధన పరమునందు వినబడెనని దానియేలు గ్రహించి దానికి ప్రత్యుత్తరము ఇచ్చు దేవదూత ఎదిరింపబడి 3 వారములు నిలుపు చేయబడెను. ఈ సమాచారము చెప్పు దేవదూత నిలుపుదలకు కారణమేమనగా "పారశీకుల రాజ్యాధిపతి" తన్ను ఎదిరించెను. మిఖాయేలు అను "ప్రధాన దేవతూత" తనకు సహాయము చేయగా వచ్చి తనను నిలుపుదల చేసిన పారశీక రాజ్యాధిపతిని ఓడించెను. దేవదూత దానియేలు వద్దకు వెళ్ళక పూర్వము అతడు ఈలాగు చెప్పెను.

నేనెందుకు నీ యొద్దకు వచ్చితినో అది నీకు తెలిసినది గదా నేను పారశీకుడగు అధిపతితో యుద్ధము చేయుటకు మరలా పోయెదను. నేను బయలు దేరుచుండగానే గ్రీకీయుల దేశము యొక్క అధిపతి వచ్చును. అయితే సత్య గ్రంథమందు వ్రాసినది నీతో చెప్పెదను. మీ అధిపతియగు మిఖాయేలు గాక ఈ సంగతులను గూర్చి నా పక్షముగా నిలువ తెగించిన వాడొకడును లేడు. ఈ లేఖన భాగములో ఆశ్చర్యకరమైన సంఘటనలు అనేకం మనము చూచుచున్నాము మరలా దేవుని దూతలందరు సర్వశక్తి గలిగిన వారు కాదు వీరందరు దుర్మార్గత ప్రేరేపించు దుష్టాత్మల దూతలతో వాస్తవమునకు పోరాడువారై యున్నారు.

రెండవదిగా ఇతరుల కంటే మిఖాయేలు వంటి కొందరు దేవదూతలు చాలా బలము గలవారై యున్నారు. ఇప్పుడు దానియేలుతో మాట్లాడుచున్న దేవదూత కంటే మిఖాయేలు చాలా శక్తి సంపన్నుడు.

## జవాబులు లేని కొన్ని ప్రశ్నలు

మూడు వారముల ఆలస్యము లేకుండా దానియేలు ప్రార్ధనకు దేవుడు **మిఖాయేలు** ద్వారా సందేశము వెంటనే పంపి ఉండవచ్చును గదా. ప్రధాన దూత మిఖాయేలు సహాయము లేకుండా "పర్షియా దేశపు అధిపతిని" జయించి ముందుకు పగులగొట్టుకొని వెళ్ళలేని దూతను దేవుడు ఎందుకు పంపవలసి వచ్చినదో బైబిలు మనకు స్పష్టముగా తేటబర్చుట లేదు. ఎవ్వరికైన సందేశము అందించుటకు దేవదూతలను దేవుడు ఎందుకు ఉపయోగించుకొనెనో మనము చెప్పజాలము దానియేలుకు వినబడునట్లుగా దేవుడు తానే స్వయముగా వెళ్ళి ఎందుకు మాట్లాడకూడదు. లేక దానియేలునే తాత్కాలికముగా పరలోకమునకు ఆత్మ వశునిగా తీసుకొని వెళ్లి అతనితో మాట్లాడ కూడదు?

ఈ మర్మము మనము గ్రహింపలేము. దేవుని దూతలకును, ఆ సాతాను దూతలకును ఆత్మల ప్రపంచములో ఎల్లప్పుడు పోరాటములు జరుగుచుండుటను గూర్చి ఈ భాగము రుజువు పర్చుచున్నదా? కాదు గాని కొన్ని వేల సంవత్సరముల క్రిందట మూడు

వారముల పోరాట మొకటి తక్కువ శక్తిగల దేవుని దూతలకును సాతాను దూతయైన పారశీక అధిపతికిని పోరాటము జరిగియుండెనని ఒకవేళ దేవుడు అనుమతింప కుండినచో ఆ పోరాటము జరిగి యుండనేరదు. ***బైబిలు గ్రంథములో ఉదహరించబడిన ఒకే ఒక్క పోరాటము భవిష్యత్తు కాలములో పరలోకమందు జరగబోవునదని ప్రకటన గ్రంథములో వ్రాయబడినది.*** దేవదూతల మధ్య పోరాటములు ఎన్నియో జరిగియుండ వచ్చునని మనము దీనిని బట్టి ఊహించు కొనుచున్నాము.

## ఒక ఇతిహాసపు కథ ఆధారము చేసుకొని చెప్పబడిన మరియొక ఇతిహాసపు కథ

దానియేలును గూర్చియు మరియు పర్షియా దేశపు అధిపతిని గూర్చియు వ్రాయబడిన వృత్తాంతము దేవదూతల యొక్క పోరాటము ఫలితముగా జరుగుచుండు ఆత్మీయ పోరాటమని మనము తేల్చి చెప్పవచ్చునా? దూతల మధ్య ఎల్లప్పుడు జరుగుచుండు పోరాటములు గూర్చి దైవ గ్రంథములోని ఆయా లేఖన భాగములను ఆధారముచేసుకొనుట అను దాని మీద ఈ **భావము** వచ్చి యుండ వచ్చును. ఈ దానియేలు వృత్తాంతము దూతల మధ్య జరుగు ఆత్మీయ పోరాటములను ఋజువు చేయుచున్నదని మనము గ్రహింపవచ్చునా?

ఈ ఇతిహాస కథను గూర్చి విస్తరించు మాట్లాడు వారు సాధారణముగా వేయు ప్రశ్న "ఒకవేళ ఒక దినపు ఉపవాసము తరువాత జవాబు రాకపోవుట వలన దానియేలు తన ఉపవాస దీక్షను విరమించి యుండకూడదా?" దీనికి జవాబుగా పేరేలేని ఒక దేవదూత దానియేలు యొక్క ప్రార్థనకు జవాబు తీసుకొని వచ్చునంత వరకు దానియేలు యొక్క పట్టుదలతో కూడిన ప్రార్థన పేరులేని ఆ దేవదూత జయము నొందు వరకు పోరాడుచునేయుండెను. దానియేలు ప్రార్థన చేయుచునే యుండెను. దానియేలు ప్రార్థన చేయుట మానివేసి యుండిన యెడల పారశీక అధిపతిని దేవదూత పోరాటములో జయము పొంది బ్రద్దలు కొట్టుకొని దూసుకొని పోలేక ఉండును. మన పక్షముగా పోరాడు దేవదూతలు జయము పొందవలెనంటే మనము కూడా ప్రార్థనల విజ్ఞాపనల యందు ఆత్మీయ పోరాటము చేయుచూనే ఉండడలెను అట్లు కాని యెడల దేవుని దూతలపై దురాత్మలు జయము పొందవచ్చును.

దానియేలు "ఆత్మీయ పోరాటము చేయుచుండుట" లేదు గాని పట్టుదలతో దేవునికి **ప్రార్థన** చేయుచుండెను. దయ్యపు దూతలను గద్దించుట గాని బంధించుట గాని వాటితో మాట్లాడుట గాని, యుద్ధము చేయుట గాని లేదు ***మూడు వారముల పట్టుదల ప్రార్థనానంతరము పేరు లేని ఒక దేవదూత వచ్చి జరిగిన పోరాటమును గూర్చి తెలియ చెప్పునంత వరకు పైన ఒక పోరాటము జరిగియున్నదని దానియేలుకు కూడా తెలియదు.*** కాని మూడు వారములు దానియేలు ప్రార్థించుట యందును, దేవుని సన్నిధి యందును గడిపెను.

పై ప్రశ్నను ఈ విధముగా మార్పు చేయుదుము: రెండు మూడు దినముల అనంతరము దానియేలు, ప్రార్థన దేవుని సన్నిధిని వెదుకుట అను దానికి మాని వేసిన యెడల సమాచారము తీసుకొను వచ్చు ఆ పేరు లేని దేవదూత దేవుని జవాబు సందేశమును తీసుకొని

రాలేక ఉండునేమో "దానియోలూ నీవు ప్రార్ధన చేయుచు నుండుట చాలా మంచిది లేనియెడల నేను ఈ సందేశము తీసుకొని రాలేక పోయి యుందును" అని ఆ పేరులేని దేవదూత చెప్పియుడునేమో? కాని అట్లు ఎంత మాత్రము కాదు ఎందుకనగా ప్రధాన దూతయైన మిఖాయేలు వచ్చి పోరాడి జయించి దేవుని ప్రత్యుత్తరముతో నన్ను నీయొద్దకు పంపెనని ఆ దేవదూత చెప్పెను. వాస్తవమునకు ఆ దేవదూతను మరియు ప్రధాన దూతయైన మిఖాయేలును దానియేలు ప్రార్ధనకు ప్రత్యుత్తర సందేశము పంపించి ఇశ్రాయేలు ప్రజల భవిష్యత్తులో జరగబోవు దానికి మనకు తెలియ పర్చెను.

ఒకవేళ దానియేలు రెండు దినముల ప్రార్ధన అనంతరము ప్రార్ధించుట మానివేసినప్పుడు ఆ దేవదూతల ఇద్దరితో దేవుడు "దానియేలు ప్రార్ధన మానివేసి యున్నాడు గనుక మీరిరువురు దానియేలు ప్రార్ధనకు జవాబు తీసుకొని వెళ్ళవలసిన అవసరత లేదు అని దేవుడు ఆ దేవ దూతలను నిలిపి వేసినట్లయితే దానియేలు గ్రంథములో 11, 12 అధ్యాయములు లేకనే పోవును."

దానియేలు ఎంతో ఆసక్తితోను పట్టుదలతోను ***ప్రార్ధించు*** చుండగా దేవుడు ఆ ఇరువురి దూతలను పంపెను. అలాగునే మన జీవితములో కూడా మనము పట్టుదలతో ప్రార్ధించిన యెడల దేవుడు దేవదూతల ద్వారా గాని మరొకరి సహాయము ద్వారాగాని మన ప్రార్ధనలకు జవాబిచ్చును. పరిశుద్ధ గ్రంథములో దేవుని వద్ద నుండి జవాబు తీసుకొని దేవుని దూతలు ఆయన బిడ్డల యొద్దకు వచ్చుటకు ఎన్నో లేఖన భాగములు కలవు. మూడు వారముల ప్రార్ధన అవసరత లేదు గాని ఒక్క దినము ప్రార్ధన చేసినను దేవుడు జవాబిచ్చును.[86] అయితే మనము ప్రార్ధన యందు నిలకడగా ఉండవలెను. విశ్వాసులకు దేవుని వద్ద నుండి వారి వారి ప్రార్ధనలకు ప్రత్యుత్తర సందేశములను మోసుకొని వచ్చు దేవదూతలు దురాత్మ దూతలతో పోరాటము చేయవలసి వచ్చును. ఆపోరాటమును గూర్చి బహుశా మనకు ఏమియు జ్ఞానము లేకపోవచ్చును బైబిలు దానిని మనకు తెలియజేయుట లేదు.

**ఇతిహాసము - 3: "ఆదాము పడిపోయినప్పుడు సాతాను అతన్ని జయించెను. ప్రపంచ ఎలికగా అధికారమును నొందిన ఆదాము నుండి ఆ అధికారమును సాతాను చేజిక్కించు కొనెను."**

మానవ జాతి పతనమై పోయినప్పుడు వాస్తవమునకు సాతానుకు ఏమి సంభవించెను? సాతానుకు గొప్ప ఉన్నత పదవి లభించెనని కొందరు చెప్పుకొందురు. వారు చెప్పునది ఏమనగా ఆదాము "ఈ ప్రపంచమంతటికి ఏలికయై" యుండెను. అయితే ఆదాము పంతము వలన సాతాను ఈ ప్రపంచ పరిపాలనా స్థానమును చేజిక్కించు కొనెనని భూమి మీద అతను చేయనుద్దేశించిన దానంతటి యొక్క హక్కును పొందెనని తలంతురు. సాతాను దుష్ట పరిపాలనను నిరోధించుటకు దేవుడు కూడా శక్తిహీనుడైనట్లు అగుపించును. ఆదామునకును దేవునికి మధ్య ఉన్న ఒప్పందమును దేవుడు గౌరవించుచు ప్రపంచ మంతటిపైన ఆదాముకున్న

[86] ఉదా: మత్తయి 1:20, 2:13-19, 4:11; లూకా 1:11-20, 26-38 చూడుము

పరిపాలనా అధికారపు హక్కును సాతాను చేతులకు అతడే ఒప్పగించెను. గనుక ఆ ఒప్పందమును దేవుడు గౌరవించ వలసిన పరిస్థితి ఏర్పడెను. ఆదాము యొక్క న్యాయబద్ధమైన లీజు హక్కును సాతాను తన స్వాధీనము లోనికి తీసుకొనెను. ఆదాము యొక్క ఒడంబడిక అయిపోవునంత వరకు దేవుడు కూడా ఏమియు చేయలేదు.

పైన వివరించబడిన ఈ సిద్ధాంతము నిజమైనదేనా? ఆదాము యొక్క హక్కును మానవ పతనము పిమ్మట నిజముగా సాతాను స్వాధీన పరచుకొనెనా?

ఎంత మాత్రము కానేరదు. మానవ జాతి పతనము వలన సాతాను సంపాదించినది ఏమియు లేదు. కేవలము దేవుని వలన శపించబడి సంపూర్ణముగా ఒకానొక దినమందు సర్వనాశనము పొందుటను గూర్చే దేవుడు మాట్లాడాడే గాని మరి ఇంకేమియు కాదు. బైబిలు గ్రంథము వాస్తవముగా తెలియ చేయునది ఏమనగా ఆదాము ప్రాథమికముగా ఈ లోకము యొక్క దేవుడై యున్నాడని ఎక్కడను చెప్పలేదు. రెండవదిగా ఆదాము కున్నట్టిదిగా చెప్పబడు ఈ న్యాయబద్ధమైన ఒడంబడిక అధికారము కలదనియు ప్రపంచమంతటిపైన ఉన్న ఈ అదికారమును తానెవరికైనను ధారాదత్తము చేయవచ్చు ననియు బైబిలులో ఎక్కడను చెప్పబడలేదు. మూడవది ఆదాము యొక్క న్యాయబద్ధమైన కౌలుదారి అధికారము ఎప్పుడో ఒకప్పుడు ముగిసి పోవునని కూడా బైబిలు ఎక్కడను చెప్పలేదు.

వాస్తవమునకు దేవుడు ఆదామునకు ఇచ్చిన అధికారము ఏమైయున్నది? దేవుడు వారిని ఆశీర్వదించెను ఎట్లనగా "మీరు ఫలించి అభివృద్ధి పొంది విస్తరించి భూమిని నిండించి దానిని లోబర్చుకొనుడి సముద్ర చేపలను, ఆకాశ పక్షులను భూమి మీద ప్రాకు ప్రతి జీవిని ఏలుడని దేవుడు వారితో చెప్పెను" (ఆది 1:28). భూమి మీద నీవే దేవుడువై యుండుమని దేవుడు ఎక్కడను ఆదాముతో చెప్పలేదు, లేక వాతావరణమును ప్రకృతి పర్యావరణమును ఈ లోకములో జన్మించు అనేక తరముల మనుజ సంతానమును వీరందని లోబర్చుకొని వారిపై ఏలుబడి చేయమని ఎక్కడను చెప్పలేదు. అయితే ఆదాము హవ్వలకు చేపల మీద, పక్షుల మీద, భూ జంతువుల మీద అధికారమిచ్చి భూమిని నిండించి దానిని లోబర్చు కొనుమని చెప్పెను.

ఆదాముపై దేవుడు తన తీర్పు శిక్షను ప్రకటించినప్పుడు ఈ లోక "సంబంధమైన ఏలిక" అని పిలువబడు పదవి ఆదాము పోగొట్టుకొనెను. మరియు ఆదాము హవ్వలు చేపలపై గాని, పక్షులపై గాని ఉండు అదికారమును కోల్పోవలేదు. ***ఇప్పటికి మానవుడు చేపల మీదను, పక్షుల మీదను, జంతువుల పైనను, నేలను ప్రాకు ప్రతి జీవిపైనను అధికారము కలిగియే యున్నాడు.*** మానవ జాతి అంతకంతకు అభివృద్ధి పొందుచు భూమిని జనాభా సంఖ్యలో నిండించుచునే యుండిరి. ఆదాము తన ప్రాథమిక అధికారము పాప పతనములు ఏ మాత్రమును పోగొట్టుకొనలేదు.

## సాతాను ఈ "లోక సంబంధమైన దేవుడై యున్నాడా?"

పౌలు సాతానుద్దేశించి అతడు ఈ "యుగ సంబంధమైన దేవతయై" యున్నాడని

పేర్కొనెను. మరియు మన ప్రభువైన యేసు కూడా సాతానును "ఈ లోకాధికారి" అని చెప్పెను. అంతేగాని ఆదాము ఒకప్పుడు ఈ ప్రపంచమునకు ఏలికై యున్నాడని గాని ఆదాము పతనములో ఆ బిరుదును సాతాను కైవశము చేసుకొని యున్నాడని గాని, పౌలుగాని, యేసు గాని పేర్కొనలేదు.

అదియును గాక సాతాను బిరుదైన ఈ "లోక సంబంధమైన దేవత" అను పేరుతో ఈ భూమి అందంతటను సాతాను తనకిష్టమొచ్చిన దంతయు చేయగలుగుననియు దేవుడు అతనిని నిలుపుదల చేయుటకు బలహీనుడనియు రుజువు పర్చు అధారములు ఏమియు లేవు. "***భూమియందును*** పరలోకమందును సర్వాధికారము నాకియ్య బడియున్నదని" యేసు ప్రభువు చెప్పెను (మత్తయి 28:18). భూమి మీద యేసు ప్రభువుకే సర్వాధికారముండినప్పుడు సాతాను తాను ***చేయుదానంతటి*** కొరకు యేసు ప్రభువు వారి అనుమతి పొందవలెను.

పరలోకమందును, భూమియందును సర్వాధికారము యేసు ప్రభువునకు ఇచ్చినది ఎవరు? సర్వాధికారియు మరియు సర్వ సృష్టికి తండ్రియైన దేవుడు, ప్రభువైన యేసునకు ఆ అధికార మిచ్చెను. అందువలననే యేసు పరమ తండ్రిని గూర్చి మాట్లాడుచు ఆయన "ఆకాశమునకును, ***భూమికిని*** ప్రభువై యున్నాడు" అని చెప్పెను (మత్తయి 11:25; లూకా 10:21).

సమస్త సృష్టిని సృజించిన వాడు గనుక దేవుడు సర్వభూమిపై సర్వాధికారము కలిగియున్నాడు. అయితే మొదట మానవాళికి ఆ అధికారములో కొంచెము భాగము ఇచ్చి యున్నాడు. ఏది దేవుడు ఇచ్చి యున్నాడో దానిని మానవుల వద్ద నుండి ఆయన తిరిగి తీసుకొనలేదు. సాతాను ఈ లోకాధికారి లేక దేవుడు అని బైబిలు మాట్లాడునప్పుడు దాని అర్థము మారు మనస్సులేని నూతన జనము పొందని అవిశ్వాసుల ప్రజలపైనే సాతాను అధికారియై యున్నాడు. వీరు సాతాను దేవుడని గ్రహింపు జ్ఞానము లేకయే అతనికి సేవ చేయుచున్నారు.

## సాతాను చూపించు లోకాశ

సాతాను లాభము నొందిన వృత్తాంతము అరణ్యమందు యేసు ప్రభువును శోధించిన వృత్తాంతము మీద నిర్మితమైనది మత్తయి లూకా యేసు శోధను గూర్చి ఈలాగు వ్రాసిరి. లూకా వ్రాసిన శోధనల వృత్తాంతము చూచెదము.

> అప్పుడు అపవాది ఆయనను తీసుకొని పోయి, భూలోక రాజ్యములన్నిటిని ఒక నిమిషములో ఆయనకు చూపించి ఈ అదికారమంతయు, ఈ రాజ్యముల మహిమయు నీకిత్తును. అది నాకప్పగింపబడి యున్నది, అదె వరికి నేను ఇయ్యగోరుదునో వారికిత్తును. కాబట్టి నీవు నాకు మ్రొక్కితివా ఇదంతయు నీదగునని ఆయనతో చెప్పెను. అందుకు యేసు నీ దేవుడైన ప్రభువునకు మ్రొక్కి ఆయనను మాత్రము సేవింపవలెను అని వ్రాయబడియున్నదని వానికి ప్రత్యుత్తర మిచ్చెను (లూకా 4:5-8).

లోకములో ***ఉన్న దానంతటి*** పైన సాతాను యొక్క స్వాధీనములో ఉన్నదని ఈ సంఘటన ఋజువు చేయునా, లేక ఆదాము దీనినంతటిని సాతాను స్వాధీనమునకు ఇచ్చెనా? లేక సాతానును నిలువరించుటలో దేవుడు బలహీనుడాయెనా? లేదుగాని కొన్ని మంచి ఉద్దేశ్యములు కలవు.

మొదట ఈ చెప్పబడిన వాక్యములోని వేదాంత పరమైన అంశమును జాగ్రత్తగా చూచిన యెడల "అబద్ధమునకు జనకుడు" (యోహాను 8:44) అని పిలువబడిన ఒకడు చెప్పిన మాటయే యని యేసు తెలియజేసెను. కొన్ని సమయములలో సాతాను నిజమే పలుకునేమోగాని ఈ సందర్భములో మాత్రము ఒక హెచ్చరిక జెండా ఊపబడుచున్నది. దేవుడు ఏమైతే చెప్పెనో దానికి పూర్తి వ్యతిరేకతను సాతాను మాట్లాడుచున్నాడు.

దానియేలు గ్రంథము 4వ అధ్యాయములో రాజైన నెబుకద్నెజరు అవమానింపబడు కథ కలదు. మహా గర్వముతో తన స్థానమును గూర్చియు తాను సాధించు వాటన్నిటిని గూర్చియు రాజైన నెబుకద్నెజరు గొప్ప గర్వముతో, అతిశయముతో విర్ర వీగుచుండగా ప్రవక్తయిన దానియేలు ద్వారా చెప్పబడినట్లు ***సర్వోన్నతుడైన దేవుడు మానవులందరిపై పరిపాలకుడై ఆయన ఎవనికి రాజ్యాధికార మియ్య ఇష్టపడునో వానికే ఆయన రాజ్యాధికార మిచ్చునని*** నెబుకద్నెజరు తెలుసుకొను వరకు అతనికి పశువు వంటి మనస్సు ఇయ్యబడి ఉండెను (దానియేలు 4:25). ఈ వృత్తాంతమును గూర్చి నాలుగు పర్యాయములు ప్రకటించబడెను (దానియేలు 4:17, 25,32, 5:21).

దానియేలు చెప్పినట్లు, "సర్వోన్నతుడైన దేవుడు మానవులందరిపైన పరిపాలకుడై యున్నాడు." అందుకు ఆయనను చూచిన యెడల ఈ భూమిపై జరుగు కార్యక్రమములపై దేవుడు స్వాధీనము కలిగియున్నాడని తెలియుచున్నది. కాదంటారా? సాతాను యేసుతో ఏమి చెప్పుచున్నాడో దానికి పూర్తి విరుద్ధము ఏమనగా దేవుడు "ఎవరికి ఆ అధికారము ఇచ్చుటకు ఇష్టపడునో అతనికిచ్చును" అని చెప్పెను. అయితే సాతాను "తానెవరికి ఇవ్వ ఇష్టపడునో వానికిచ్చుదునని" చెప్పుకొనుచున్నాడు (లూకా 6:4).

కాగా ఈ ఇద్దరి మాటలలో యెవరి మాటలను మనము నమ్ముదుము? వ్యక్తిగతముగా నేను దానియేలు చెప్పుదానిని నమ్ముదును.

అయినప్పటికి సాతాను చెప్పుదాంట్లో కూడా కొంత సత్యము కలదు వేరొక కోణములో నుండి దానిని పరిశీలించిన యెడల దానిని మనము చూడగలము.

సాతాను "ఈ లోకమునకు దేవుడై యున్నాడు." అనగా ఇంత క్రితము నేను చెప్పినట్లు చీకటి రాజ్యమును సాతాను పరిపాలించు చున్నాడు. ప్రతీచోట ఎక్కడ ప్రజలు దేవునికి విరోధులై ఆయన ఎదుట తిరుగుబాటు చేసి దేవునిని త్రోసివేసితిరో వారిపై సాతాను పరిపాలన చేయుచున్నాడు. "సర్వలోకము దుష్టుని యందున్నదని బైబిలు చెప్పుచున్నది" (1యోహాను 5:19). తానెవరికి ఇచ్చుటకు ఇష్టపడునో వారికి ఈ భూమియందు తన అధికారమందున్న **సాతాను రాజ్యములను** అవి భౌగోళికముగా చిన్న చిన్న రాజ్యములుగా

విడగొట్ట బడియున్నవి. సాతానుకు చెడ్డ దురాత్మలు ఈ రాజ్యములను సాతాను తరుపున పరిపాలించుదురని దేవుని వాక్యములో చూచుచున్నాము (ఎఫెసీ 6:12) సాతానే ముఖ్యమైన అధిపతియై యుండగా అతని క్రింద అధికారము కలిగిన దురాత్మల వరుస క్రమముగల తరగతులు కొన్ని కలవు సాతానే వారికి అధికారము హెచ్చించుట గాని, తగ్గించుట గాని చేయుచుండును. అనగా తన అధికారము క్రింద ఉన్న తరగతులలో తక్కువ శ్రేణిగల అధికారమును యేసు కిచ్చి తన చీకటి రాజ్యమును తన తరుపున అధికారము చేయుటకు లేక పరిపాలించుటకు అధికార మిత్తునని వాగ్దానము చేయుచున్నాడు. యేసు చేయవలసిన దంతయు సాతాను యెదుట సాగిలపడి అతనిని ఆరాధించ వలెను. దేవునికి స్తోత్రములు యేసు ఆ శోధనలను జయించి ఆయన "ముందుకు సాగి వెళ్ళెను."

## సాతానుకు అట్టి అధికారము ఎవ్వరు ఇచ్చిరి?

ఈ రాజ్యములపై అధికారము తనకు "అప్పగింపబడి యున్నదని" ఏ విధముగా సాతాను తన హక్కును తెలియ జేయుచున్నాడు?

సాతాను అబద్ధమును చెప్పుచున్నాడు. ఒకవేళ సాతాను నిజమే చెప్పుచున్నాడను కుందాము.

మనము గమనించిన యెడల **ఆదాము** తన అధికారము సాతానుకు ఇచ్చియున్నాడని సాతాను చెప్పుట లేదు. మనము ఇంతకు ముందు చూచినట్లు ఈ అధికారము ఇచ్చుటకు ఆదాము వశములో లేదు. ఎందుకనగా ఆదాము కేవలము చేపలను పక్షులను భూ మృగములను పరిపాలించుట కొరకే అధికారము కలదు గాని రాజ్యములను పాలించు అదికారము లేదు. (ఆదాము పాపములో పడిపోయినప్పుడు పరిపాలించుటకు అసలు రాజ్యములే లేవు). సాతాను యేసుకు తన చీకటి రాజ్యముపై పరిపాలనా అధికారమును ఇచ్చెదనని వాగ్దానము చేయుచున్నాడు. అనగా రాజ్యములో అంతయు దురాత్మలతోను రక్షణ లేని ప్రజలతోను నిండియుండి, సాతానుపై ఆ అధికారమును ఆదాము అతనికే అప్పగించుననుట అసందర్భము ***ఆదాము సృష్టించబడక మునుపే దేవుని సన్నిధిని నుండి వెలివేయబడి పతనమై పోయిన దేవదూతలు దురాత్మలుగా మారినప్పుడు సాతాను వారిపై ఏలుబడి చేయుచున్నాడు***.

సకలలోక ప్రజలు ఈ దురాత్మలకు లోబడియుండుట వలన మరియు ఈ దురాత్మలు దేవునికి అవిధేయులై లోబడక పోవుట వలన సాతాను తనకు తానే వారిపై ఏలికగా ప్రకటించుకొనెను. కనుక ఆ దురాత్మలు ఈ చీకటి రాజ్యాధిపతికి లోబడి యుండిరి.

మరియొక విధముగా దీనిని తలంచవచ్చును. "నీవును నీ దురాత్మలను నాకు అవిధేయులైన మానవులను పరిపాలించుటకు మీకు అధికారమిచ్చు చున్నానని దేవుడు ఒకవేళ సాతానుతో చెప్పెనేమో" అను భావము ఈ లేఖనము తెలియజేయ చుండెను. దీనిని స్వీకరించుటకు మనకు చాలా కష్టముగాను, కఠినముగాను ఉండవచ్చును సాతాను ఈ లోకమంతయు నాది అని తన హక్కును గురించి ప్రకటించు కొనినప్పుడు మనము మరింత

విశదముగా ఇటు పిమ్మట చూచెదము. దేవుడు "లోకములోని మానవులందరిపైన పరిపాలించు చున్నాడు" అనునది వాస్తవమైతే (దానియేలు 4:25) అప్పుడు సాతానుకు మానవులపై గల అధికారము దేవుని వలననే అతనికివ్వబడి యున్నదని గ్రహించుటకు వీలగును.

సాతాను కేవలము చీకటి రాజ్యములనే పరిపాలించు చున్నాడు. ఈ రాజ్యములు దేవునికి వ్యతిరేకముగా తిరుగాబాటు చేసి ఆయన అధికారమును వ్యతిరేకించి యున్నవి. పరలోకము నుండి వెళ్ళగొట్టబడిన తరువాత సాతాను ఈ చీకటి రాజ్యములనే పరిపాలించు చున్నాడు. ఆదాము పతనమవునంత వరకు ఈ చీకటి రాజ్యమందు దేవుని అధికారమును ధిక్కరించి తిరుగుబాటు చేసిన దేవదూతలే సాతాను రాజ్యమందున్నారు. అయితే ఆదాము పాపము చేసిన తరువాత సాతాను యొక్క తిరుగుబాటు రాజ్యములో తానుకూడా చేరి సభ్యుడైనాడు. అప్పటినుండి సాతాను రాజ్యమందు కేవలము తిరుగుబాటు చేసిన దూతలు మాత్రమే కాక, తిరుగుబాటు చేసిన మానవులు కూడా సభ్యులైరి.

ఆదాము సృజించబడక మునుపే చీకటితో నిండిన ఈ తిరుగుబాటు రాజ్యమును సాతాను పరిపాలించు చున్నాడు. కనుక ఆదాము పతనమైనప్పుడు సాతానుకేదో లాభ ప్రాప్తి అయినట్లుగా తలంచరాదు. ఆదాముకు కలిగిన సర్వాధికారములను సాతాను చేజిక్కించుకున్నాడు అనునది వాస్తవము కాదు. సాతాను అధిపతియై ఏ చీకటి రాజ్యమును తిరుగు బాటుదారుల రాజ్యమును పరిపాలించుచున్నాడో ఆదాము పాపము చేసి ఆ రాజ్యములోనికి చేరిపోయి యున్నాడు.

## ఆదాము పతనమును బట్టి దేవుడు ఆశ్చర్య పడినా?

సాతాను "లాభ ప్రాప్తి సిద్ధాంతములో" మరియొక తప్పు అంశమున్నది. దీని వలన దేవుని గూర్చి ఒక దురభిప్రాయము కలుగుచున్నది. ఆదాము పతనము ఎట్లు సంభవించెనో దేవునికి ఏ మాత్రము తెలిసినట్లుగా లేక ఆ దుస్సంఘటను బట్టి దేవుడు బహు చింతా క్రాంతుడాయెనని అభిప్రాయ పడుదురు. ఆదాము హవ్వలను సాతాను శోధించుటయు దాని దుష్ఫలితమైన మానవ పతనము దేవుడు తెలుసు కోలేనంత అజ్ఞానియా? దేవుడు సర్వజ్ఞుడు గనుక సాతాను శోధనలో ఆదాము పతనములో ఏమి సంభవించెనో దేవుడు పూర్తిగా ఎరిగిన వాడైయ్యెను. అందువలననే మానవ విమోచనకు, విడుదలకు దేవుడు ప్రణాళికలను ముందుగానే సిద్ధపర్చెనని మానవ జాతి సృజించక మునుపే దేవుడు మానవుని కొరకు అతని రక్షణ కొరకు సమస్తము ముందుగానే సిద్ధపర్చెనని బైబిలు తేటపర్చుచున్నది (మత్తయి 25:34, అపొ 2:2-23, 4:27-28, 1 కొరింథీ 2:7-8, ఎఫెసీ 3:8-11, 2 తిమోతి 1:8-10, ప్రకటన 13:8).

సాతాను పతనమగునని ఎరిగి ఉండినని దేవుడు అతనిని సృజించెను. ఆదాము హవ్వలు కూడా పడిపోవుదురని దేవుడు వారిని సృజించెను. అందుచేత సాతాను మాయోపాయము చేసి దేవుని వద్దనుండి ఏదో లాభము పొందియున్నాడని గ్రహించుటకు ఆస్పదము లేదు.

సాతాను ఈ "లోక సంబంధమైన దేవుడు లేక దేవతగా" ఉండుటకు ఒక విధముగా

దేవుడే కొంత అనుమతి ఇచ్చి యున్నాడేమోనని తలంచ వచ్చును. సాతానును దుష్ట పరిపాలన దుష్ట కార్యములు చేయకుండా దేవుడు ఆపగలడు (ప్రకటన 20:1-2) లో చెప్పబడునట్లు ఒకానొక దినమున సాతాను దుష్ట కార్యక్రమములన్నిటిని దేవుడు నిలిపివేయును.

అనగా దేవుడు ఇచ్ఛయించుట లేదు గాని **మనుష్యులందరూ** రక్షింపబడి సాతాను పరిపాలనలో నుండి తప్పింపబడ వలెనని కోరుచున్నాడు (అపొ 26:18, కొలస్స 1:13, 1 తిమోతి 2:3-4, 2 పేతురు 3:9). చీకటిని ప్రేమించు ప్రతివారును సాతాను పరిపాలనలో ఉండుటకు దేవుడు అనుమతిని ఇచ్చుచున్నాడు (యోహాను 3:19), ఎవరైతే దేవునికి వ్యతిరేకముగా తిరుగుబాటు చేసి జీవింతురో వారిని సాతాను రాజ్యమందు దేవుడు ఉండనిచ్చు చున్నాడు.

సాతాను యొక్క చీకటి రాజ్యములో నుండి మనుష్యుడు తప్పించబడునట్లు మనమేదైనా సహాయము చేయలేమా? అవును వారు దుష్టుని అధికారము నుండి తప్పించబడునట్లు తమ పాపము విషయమై పశ్చాత్తాపము పడునట్లు సువార్తను నమ్మి యేసు ఆజ్ఞాపించునట్లు దేవుని వైపు తిరుగునట్లు మనము ప్రార్థింపగలము (యేసు మనకు ఆవిధంగా ఆదేశించారు). వారు సాతాను అధికారము నుండి విడుదల పొందుదురు. దురాత్మల స్వాధీన మందున్న ప్రజలను వారి చేతులలో నుండి మనము "పెరికి వేయగలమా అను భావము సరియైనది కాదు. వారు చీకటిలోనే ఉండుటకు ఇష్టపడునంత కాలము దేవుడు వారిని ఉండనిచ్చును. తన శిష్యులతో యేసు ఈలాగు చెప్పుచు ఒకవేళ ప్రజలు ఏయే పట్టణములలో వారు క్రీస్తు సందేశమును అంగీకరింపక పెడచెవిన పెట్టుదురో వారు తమ పాద ధూళిని ఆ పట్టణములో దులిపి వేసి వేరే పట్టణములో వెళ్ళి ప్రకటింప వలయును. (మత్తయి 10:14). వారిని ఆ పట్టణములోనే ఉండి సాతాను యొక్క కోటలను కూల్చివేయునంత వరకు క్రీస్తు సువార్తకు ఆ పట్టణస్థులు అంగీకరించు వరకు అచ్చటనే ఉండునని యేసు తన శిష్యులతో చెప్పలేదు. గాని పశ్చాత్తాప పడి మారు మనస్సునొంది దేవుని తట్టు ఆ పట్టణ జనులు తిరుగు వరకును ఆ ప్రజలను ఆ దుర్మార్గ దుష్టాత్మల స్వాధీనములోనే ఆ ప్రజలను ఉండనిచ్చును.

## సాతానుపై దేవునికి సంపూర్ణ అధికారము కలదని తెలియజేయు మరియొక రుజువు

మానవ పతనములో సాతాను పై దేవునికున్న అధికారమును ఆయన ఏమాత్రము కోల్పోవలేదని ఎన్నో లేఖన భాగములు రుజువు పర్చుచున్నవి. సాతానుపై దేవుడు అప్పుడు ఇప్పుడు ఎల్లప్పుడు సర్వాధికారము కలిగి యున్నాడు. ఎంత వరకు దేవుడు సాతానుకు అనుమతి నిచ్చునో అంతవరకే సాతాను తన దుష్ట కార్యములను జరిగించుచూనుండును. పాత నిబంధన లోని కొన్ని దృష్టాంతములను చూచెదము.

యోబు గ్రంథములోనే ఒకటి రెండు అధ్యాయములో సాతానుపై దేవుని కున్న సర్వాధికారమును మనము గమనించ వచ్చును. దేవుని సింహాసనము ఎదుట సాతాను నిలిచియుండి యోబు విషయమై నిందారోపణ చేయుచున్నాడు. ఏ కాలమందైనను భూమి

యందున్న ఏ మనుష్యుని కంటే ఎక్కువగా యోబు దేవునికి విధేయుడై యుండెను. అందువలననే సాతాను యోబు మీదనే తన గురిని నిలిపి ఉంచెను. సాతాను యోబు మీద "తన గురిని" నిలిపి ఉంచి యున్నాడని దేవుడు ఎరుగును (యోబు 1:8). మరియు యోబుపై సాతాను నిలుపు నేరములను దేవుడు వినుచూ ఉన్నాడు. దేవుని వద్ద నుండి ఎన్నో అశీర్వాదములను అతను పొందుతున్నాడు గనుక యోబు దేవునిని సేవించు చున్నాడని సాతాను ఆరోపించెను ( యోబు 1:9-12).

యోబు చుట్టు దేవుడు కంచె వేసియున్నాడు. గనుక యోబుకు కలిగిన ఆశీర్వాదము లన్నింటిని తీసి వేసిన యెడల అతడు దేవుని విడిచి పోవునని ఆరోపించెను. కనుక యోబును బాధించుటకు సాతానుకు కొంత పరిమితి వరకు అనుమతిచ్చెను. తొలుత సాతాను యోబు శరీరమును తాక లేదు గాని అటు పిమ్మట యోబు దేహమును బాధించుటకు సాతానుకు అనుమతియ్యబడెను. అయితే అతని ప్రాణమును ముట్టవద్దని సాతానుకు దేవుడు ఆజ్ఞాపించెను ( యోబు 2: 5-6 ).

తాను చేయనుద్దేశించిన దానంతటిని సాతాను తానంతట తానుగా ఏమియు చేయలేడని ఈ వాక్య భాగమును బట్టి తెలుసుకొనుచున్నాము. దేవుడు అనుమతించిన మేరకు యోబు ఆస్థి పాస్థుల మీద సాతాను అనుమతితో కూడిన అధికారము పొందెను. దేవుడు అనుమతించు వరకు మాత్రమే యోబు శరీరమును అతని ఆరోగ్యమును సాతాను దొంగిలింపగలిగెను. దేవుని అనుమతి ఇవ్వలేదు గనుకనే యోబు ప్రాణమును సాతానుడు తీసుకొనలేక పోయెను.[87] దీనిని బట్టి ఆదాము పతనము నుండియు సాతాను దేవునికి సర్వాధికారము కలదని తెలుసుకొనుచున్నాము.

## దురాత్మ యొకటి "దేవుని వద్ద నుండి" వచ్చి సౌలును ఆవరించుట

పాత నిబంధనలో దేవుడు తన ఉగ్రతను చూపించుటకు సాతాను యొక్క దురాత్మలను సాధనములుగా వాడుకొను ఉదాహరణలు ఎన్నియో కలవు. 1 సమూయేలు 16 : 14 లో "యెహోవా ఆత్మ సౌలును విడిచి పోయి యెహోవా యొద్ద నుండి దురాత్మ యొకటి వచ్చి సౌలును వెరపింపగా" ఈ సందర్భము దేవునికి అవిధేయుడైన రాజైన సౌలును శిక్షించుటకు జరిగినది.

అయితే "దేవుని వద్ద నుండి వచ్చిన దురాత్మ" యొకటి అను మాటల యొక్క

---

[87] ఈ వృత్తాంత మంతయు కొందరు ఇతిహాస కథగా నమ్మునట్టి "తన భయము కొలది యోబు సాతానుకు తలుపు తెరచెను అను విషయమునకు రుజువై యున్నది. యోబును గూర్చి దేవుడే సాతానుకు తెలియజెప్పెను (యోబు 2:3). మరియు అందుకు యెహోవా నీవు నా సేవకుడైన యోబు సంగతి ఆలోచించితివా? అతడు యదార్థవర్తనుడును, న్యాయవంతుడునై దేవుని యందు భయభక్తులు గలిగి చెడుతనమును విసర్జించిన వాడు, భూమి (తరువాయి భాగం పక్క పేజీ లో చూడుము) మీద అతని వంటి వాడును ఎవడును లేడు. నిష్కారణముగా అతనిని పాడుచేయుటకు నీవు నన్ను ప్రేరేపించినను అతను ఇంకను తన యదార్థతను వదలక నిలకడగా ఉన్నాడనగా" దీని గూర్చి మరింత వివరముగా నా పుస్తకములో నేను చర్చించియున్నాను. ఆ పుస్తకము పేరు 'దేవుడు పరీక్షించును' (175-181 పేజీలు) అవి ఇంగ్లీషు భాషలో కూడా మా వెబ్‌సైట్ (www. shepherdserve.org) నందు చదవగలరు.

భావము ఏమిటి? పరలోకములో తమ యొద్ద ఉండిన దురాత్మను సౌలు వద్దకు పంపుట లేదా దేవుడు సర్వాధికారియగుటను బట్టి సాతాను యొక్క దురాత్మలలో ఒక దానిని సౌలును పీడించుటకు దేవుడు అనుమతినిచ్చెనా ? బైబిలులో ఉన్న అనేక సంఘటనలను బట్టి ఈ రెండవ దానిని అనగా దేవుడు అనుమతి నియ్యగా సాతాను వద్ద నుండి దురాత్మ యొకటి సౌలు వద్దకు వచ్చెనని సాధారణంగా చాలా మంది క్రైస్తవులు నమ్ముదురు. సౌలును దేవుడు క్రమ శిక్షణలో ఉంచుటకు అతనిని శిక్షించుటకు, బాధించుటకు దేవుడు దురాత్మను అనుమతించెనని కారణము చెప్పుదురు. దీన్ని బట్టి మనము గ్రహించునది ఏమనగా దురాత్మలపై దేవుని సార్వభౌమత్వ సర్వాధికారము క్రింద దేవుని ఆధీనములోనే అవి ఉన్నవని గ్రహించుటకు వీలగును.

న్యాయాధిపతులు 9 : 23 లో "దేవుడు అబీమెలెకును, షెకెము యజమానులకును వైరము కలుగుటకై వారి మీదికి దురాత్మను పంపెను" వారి దుర్మార్గ క్రియలను బట్టి వారిని శిక్షించ నుద్దేశించి దైవ తీర్పుగా వారి మీదికి దురాత్మ పంపబడెను. పరలోకములో దేవుని వద్ద నుండి దురాత్మ పంపబడెను అను మాటలు సరికాదు గాని వాస్తవముగా అయోగ్యులైన వ్యక్తుల మీద దుర్మార్గ ప్రణాళికలు రచించినట్లుగా సాతాను యొక్క అధికార ప్రదేశము నుండియే దేవుని అనుమతితో ఈ దురాత్మ వారి మీదికి పంపబడెను అని గ్రహించుట భావ్యము దేవుని అనుమతి లేకుండా ఏ దురాత్మలైనను ఏ వ్యక్తికి వ్యతిరేకముగా పని చేసి విజయము పొందజాలదు. ఒక వేళ అది వాస్తవము కానట్లయితే దేవుడు సర్వశక్తిమంతుడని పిలువబడుట సరికాదు. కనుక మరి యొక సారి మనము నిస్సందేహముగా నమ్మునది ఏమనగా ఆదాము పడిపోయినప్పుడు దేవుని స్వాధీనము మించి ఏ అధికారమును సాతాను పొంది యుండలేదు.

## నూతన నిబంధనలో సాతానుపై దేవునికున్న సర్వాధికారమును గూర్చిన కొన్ని ఉదాహరణలు:-

ఆదాము పతనములో సాతాను లాభము పొందినాడు అను సిద్ధాంతము తిరస్కరించుటకు నూతన నిబంధనలో మరి కొన్ని అదనపు ఋజువులు కలవు. ఉదాహరణకు లూకా 9 :1 లో యేసు తన పండ్రెడుగురి శిష్యులకు సమస్త దయ్యములపై అధికారము ఇచ్చెనని మనము చదువుచున్నాము. అదనముగా కూడా లూకా 10 : 19 వచనములో యేసు తన శిష్యులతో "ఇదిగో సర్పములను తేళ్ళను త్రొక్కుటకు, ***సర్వాధికారము శత్రువు బలమంతటి మీదను నేను మీకిచ్చు చున్నాను*** వాటిలో ఏదియు మీకు హాని చేయనేరదు."

మొట్ట మొదట యేసుకు ఈ సర్వాధికారము ఆయనకు కలిగి ఉంటేనే గాని ఆయన తన శిష్యులకు సాతాను ***బలమంతటి మీదను అధికారము ఇచ్చి ఉండనేరడు***. గనుక దీనిని బట్టి మనము గ్రహించునది ఏమనగా సాతానుపై దేవునికి సర్వాధికారములు కలవని తెలుసుకొనుచున్నాము.

అటుపిమ్మట లూకా సువార్తలో మనము చదువుచున్నట్లుగా యేసు పేతురుతో "సీమోనూ, సీమోను, ఇదిగో సాతాను మిమ్మును పట్టి, గోధుములవలె జల్లించుటకు **నా అనుమతి**

**కోరెను**. (లూకా 22 : 33). దేవుని వద్ద నుండి అనుమతి పొందకుండా సాతాను తనంతట తానుగా పేతురును గోధుమల జల్లెడలో వేసి జల్లింపలేకపోవును. అనగా సాతాను దేవుని అధికారము క్రిందనే లేక స్వాధీనము క్రిందనే ఉంచబడును.[88]

## వేయి సంవత్సరములు సాతాను చెరలో ఉంచబడుట

ప్రకటన 20వ అధ్యాయములో ఒక దూత సాతానును బంధించి చెరలో ఉంచుటను గూర్చి మనము చదువుచున్నాము. ఆదాము ఇచ్చిన లీజు అధికారము యొక్క కాల పరిమితి ముగించుటను గూర్చి ఇక్కడ మన మేమి చదువుట లేదు. సాతాను చెరలో ఉంచబడుటకు హేతువు అతడు "జనాంగములను ఇంకనే మాత్రమును మోసగించ కుండా బంధించబడెను" (ప్రకటన 20:3).

ఆశ్చర్యకరమైన విషయమేమనగా వేయి సంవత్సరముల చెర తీరిన పిమ్మట సాతాను విడుదల చేయబడెను. " అతడు విడుదల పొందిన పిమ్మట భూమి పైకి వచ్చి నాలుగు దిక్కుల ఉన్న వివిద దేశముల జనాంగములను మోసపరుచుటకు బయలు దేరును" (ప్రకటన 20:8). ఆలాగు మోసగింపబడిన దేశములు వారి వారి యుద్ధ సైన్యములను సమకూర్చుకొని యేసు యెరూషలేము పట్టణములో పరిపాలన చేయుచుండగా ఆయనకు వ్యతిరేకముగా యుద్ధ మాడుటకు నడిచి యుండిరి. వారు ఆలాగు పరిశుద్ధ పట్టణమును ముట్టడి వేయుచుండగా పరలోకము నుండి అగ్ని దిగివచ్చి వారిని సర్వ నాశనము చేసెను (ప్రకటన 20:9).

ఆదాము యొక్క పతనము వలన భూలోకమును ఏలు లీజు అధికారము సాతాను వేయి సంత్సరముల చెర నుండి విడుదల పొందిన పిమ్మట ఆ కొద్ది కాలముకే ఇవ్వబడును అనుటను నమ్ము వారు ఎంత బుద్ధిహీనులు గదా! ఆ కొద్ది కాలము కొరకు దేవుడు సాతానును విడుదల చేసెననుట ఎంతో అసందర్భమైన సంఘటన.

ఈ లేఖన భాగమును బట్టి మనము గ్రహించునది ఏమనగా సాతానుపై దేవునికి సర్వాధికారము కలిగి సంపూర్తిగా దేవుని అధికారము క్రింద లేక ఆధీనము క్రింద ఉంచబడి ఉన్నాడనియు మరియు దైవికమైన ఉద్దేశ్యములను నెరవేర్చబడుటకు జనులను మోసగించుటకు సాతానుకు దేవుడు అనుమతినిచ్చెను అని మనము నేర్చుకొనుచున్నాము.

యేసు ప్రభువు వారి 1000 సంవత్సరముల పరిపాలన భవిష్యత్ కాలములో జరుగనై యున్నది. అప్పుడు సాతాను ఎవరిని మోసగింపకుండా తాను ఎట్టి విధమైన దుర్మార్గ క్రియలు చేయకుండా బంధింపబడి ఉండును. అది అట్లున్నను భూమిపై ఉన్న ప్రజలు క్రీస్తు పరిపాలనకు కేవలము బాహ్యా సంబంధముగానే లోబడునట్లు ప్రవర్తించుచు ఆంతర్యములో క్రీస్తు పరిపాలించకుండా సింహాసనము నుండి పడద్రోయబడవలెనని కోరుకొనుచు నుందురు. "ఇనుప దండముతో పరిపాలించు" ప్రభువైన యేసును ( ప్రకటన 19 : 15) సింహాసనము

[88] 1కొరింథీ 10:13 చదివితే దేవుడు మన శోధనలకు కొన్ని హద్దులు ఉంచాడు అని ఇది తెలుపుతోంది, ఆ ప్రకారంగ ఆయన శోధకుడికి కొన్ని పరిమితులు ఉంచాడు అని దీని ద్వారా తెలుస్తోంది.

నుండి పడద్రోయ జాలరని తెలిసి యుండి వారెట్టి విధమైన తిరుగుబాటు చర్యకు ప్రయత్నము చేయకుండిరి.

అయితే సాతాను విడుదల చేయబడిన పిమ్మట వారి తిరుగుబాటు చర్య అసాధ్యమని తెలుసుకొనియు యేసును తమ హృదయములలో ద్వేషించుచుండు వారిని సాతాను ఇంకను మోసగించుటకు దేవుడు అనుమతినిచ్చి యున్నాడు. అప్పుడు జనుల హృదయాలోచనలు బయలుపడి వారి అంతరంగములోని అసహ్యకరమైన ఆలోచనలన్నియు బయలుపడినప్పుడు నీతిగల న్యాయాధిపతియైన దేవుడు తన రాజ్యమందు నివసించుటకు అనర్హులైన వారందరిపైన ఆయన తన న్యాయ తీర్పులను ప్రదర్శించును.

నేటి దినమున కూడా ప్రజలను సాతాను మోసగించుటకు దేవుడు అతినికి అనుమతినిచ్చుటకు  కూడా ఇదే కారణము. మనుష్యులలో ఎవ్వరును మోసగింపబడకూడదు అనునదే దేవుని ఉద్దేశ్యము. అయితే సాతాను యెడల దేవుని సంపూర్ణ ఉద్దేశ్యములన్నిటిని గూర్చి వివరముగా  అటు తరువాత వచ్చెడి అధ్యాములలో చదువగలము. అయితే జనుల హృదయాలోచనలు ఏమైయున్నవి అనునవి తెలుసుకొనుట దేవుని ప్రస్తుత కర్తవ్యము. ఎవరైతే దేవుని సత్యమును సంపూర్ణముగా ఎరిగియున్నారో ఎవరు సాతాను చేత మోసగింపబడకుండా దేవుని సత్యమును సంపూర్తిగా ఎరిగియున్నారో ఎవరు సాతాను చేత మోసగింపబడకుండా దేవుని సత్యమందు నిలిచి ఉందురో అట్టి జనుల హృదయములను దేవుడు తెలుసుకొనుటకు చూచుచున్నాడు. దేవుని సత్యమును తిరస్కరించి నిర్లక్ష్యముగా ఉండు హృదయములు గలవారిని మోసగించుటకు సాతానుకు దేవుడు అనుమతినిచ్చి యున్నాడు.

> క్రీస్తు విరోధిని గూర్చి పౌలు ఈ విధముగా వ్రాయుచున్నాడు, ధర్మ విరోధి బయలుపరచబడును. ప్రభువైన యేసు తన నోటి యూపిరి చేత వానిని సంహరించి తన ఆగమన ప్రకాశము చేత నాశనము చేయును. ***నశించుచున్న వారు తాము రక్షింపబడుటకై సత్య విషయమైన ప్రేమను అవలంభింవక పోయిరి. గనుక వాని రాక అబద్ధ విషయమైన సమస్త బలముతోను, నానా విధములైన సూచక క్రియల తోను మహత్కార్యములతోను దుర్నీతిని పుట్టించు సమస్త మోసముతోను, నశించుచున్న వారిలో సాతాను కనవరచు బలమును అనుసరించి ఉండును. ఇందుచేత సత్యమును నమ్మక దుర్నీతి యందు అభిలాష గల వారందరును శిక్షా విధి పొందుటకై అబద్ధమును నమ్మునట్లు మోసము చేయు శక్తిని దేవుడు వారికి పంపుచున్నాడు*** (11 థెస్స 2:8-12).

"మోసగించు ప్రభావమును అబద్ధమును నమ్ము" వారి మీదికి దేవుడు పంపుచున్నాడు అను దానికి దేవునికి మనము గౌరవము ఆపాదించవలసి యున్నది. మరియు ఈ "సత్యమును నమ్మని" ఈ ప్రజల మీదకే మోసగింపబడు శక్తి వారి మీదికి పంపుచున్నాడు.

వారు సువార్త నమ్ముటకు వారికి కొంత అవకాశమియ్యబడెను. కాని వారు అట్టి అవకాశమును సువార్తను త్రోసి వేయుట వలన పోగొట్టు కొనిరి. సాతాను క్రీస్తు విరోధికి అబద్ధ సూచనలు మోస పూరిత అద్భుతములు చేయుటకు శక్తి నిచ్చుచున్నాడు. గనుక క్రీస్తును విసర్జించు వారు ఈ లాగున మోసపుచ్చ బడుచున్నారు. "వారందరూ తీర్పు తీర్చబడవలను" అనునదియే దేవుని చిట్టచివరి ఉద్దేశ్యం. ఇట్టి కారణము చేతనే అనేక జనములను సాతాను చేత మోసగించబడుటకు దేవుడు సాతానుకు అనుమతినిచ్చుచున్నాడు.

భూమిపైన సాతాను పనిచేయుటకు దేవుడు అతనికి అనుమతి ఇవ్వకుండినట్లయిన సాతాను పడిపోయినప్పుడు మొదట ఈ మహా విశ్వాంత రాళములో ఏదో ఒక దిక్కునకు సాతానును దేవుడు నెట్టి వేసి ఉండెడివాడు. 2 పేతురు 2: 4 లో దేవ దూతలు పాపము చేసినప్పుడు దేవుడు వారిని విడిచి పెట్టక నరకంలో ఒక మూలకు వారిని పడద్రోసి వారిని "కటిక చీకటి గల బిలములలో తీర్పు దినము వరకు" వారిని నిర్భంధించి ఉంచెను. తన దైవ చిత్తము ఉద్దేశ్యమునకు సరిపోయినట్లయితే సర్వశక్తియు సర్వాధికారియైన మన దేవుడు సాతాను విషయములో గాని మరి అతని దూతలలో గాని వారిని కూడా ఆలాగుననే చేసి ఉండును. అయితే దేవుడు ఆయన కారణములను బట్టి లేక ఉద్దేశ్యములను బట్టి కొంతకాలము వరకు సాతాను అతని దూతలను భూమి మీద పనిచేయుటకు అనుమతి యిచ్చి ఉండెను.

## నరక బాధను గూర్చి దయ్యములు భయపడుట

ఈ అంశము మీద మన పతన యొక్క ముగింపులో మరొక చివరి లేఖన భాగము ఉదాహరణగా చూచెదము. గదరెనే ప్రాంతములో సేన అను దయ్యములతో నిండిన వ్యక్తి యొక్క వృత్తాంతములను గమనించెదము:

> ఆయన అద్దరినున్న గదరునీయుల దేశము చేరగా దయ్యములు పట్టిన యిద్దరు మనుష్యులు సమాధులలో నుండి బయలు దేరి ఆయనకు ఎదురుగా వచ్చిరి. వారు మిగుల ఉగ్రులైనందున ఎవడును ఆ మార్గమున వెళ్ళ లేక పోయెను. వారు - ఇదిగో దేవుని కుమారుడా, నీతో మా కేమి ? ***కాలము రాక మును పే మమ్మును బాధించుటకు ఇక్కడికి వచ్చితివా? అని కేకలు వేసిరి*** (మత్తయి 8 : 28-29).

ఆదాము పతనములో సాతాను లాభము నొందెనని సిద్ధాంతమును నమ్మువారు తమ వాదనలను బలపర్చుకొనుటకు ఈ వృత్తాంతమును తరచూ ఉపయోగింతురు. "న్యాయము కొరకు ఈ దయ్యములు యేసుకు విజ్ఞప్తి చేయుచున్నవి. ఎట్లనగా ఆదాము యొక్క అధికార లీజు కాలము పరిమితి ముగింపు కాకముందే బాధించబడు స్థలమునకు తమ్మును పంపు అధికారము యేసుకు లేదని వారు తెలియ జేయుచున్నారు. దేవుని నిర్ణయ కాలమున సాతాను మరియు అతని అనుచర దూతలు మండుచున్న అగ్ని గుండములో రాత్రింబంగళ్ళు బాధించబడుటకు పడవేయబడుదురు."

కాని వాస్తవమునకు నిజమైన సంగతి దీనికి పూర్తిగా వ్యతిరేకము. ఆ దయ్యములు

యేసు యొక్క శక్తిని మరియు వారిని బాధించు అధికారము ఆయనకు కలదని ఎరిగియుండియు ఎప్పుడు ఆయన కోరితే అప్పుడు అగ్నిగుండములో వారిని పడవేయగల శక్తిమంతుడని వారు ఎరిగియుండి ఆ దయ్యములు యేసు యొక్క దయ కొరకు ఆయనను వేడుకొనుచుండిరి. బాధించబడుటకు అతి శీఘ్రముగానే దేవుని కుమారుడు వారిని నరకములోనికి పంపునేమోనని దయ్యములు బహుగా భయపడి ఉన్నవి. " పాతాళముకు తమ్మును ఒప్పగించుటకు ఆజ్ఞాపించవద్దని ఆ దయ్యములు ఎంతగానో యేసును బ్రతిమాలుకొనుచున్నట్లు లూకా సువార్తలో వ్రాయబడెను (లూకా 8 : 31). యేసుకు న్యాయ బద్ధమైన అధికారము లేక పోయినట్లయితే ఆ దయ్యములు యేసును ఎందుకు అంతగా బ్రతిమలాడు కొనవలసి వచ్చెను.

యేసు యొక్క దయా కనికరము మీద మాత్రమే వారు సంపూర్తిగా ఆధారపడి ఉన్నారని దయ్యములు గ్రహించుకొనెను. ఆ దేశములో నుండి తమ్మును త్రోలి వేయవద్దని యేసును అవి బహుగా బ్రతిమాలుకొనెను (మార్కు 5:10), సమీపమున ఉన్న పందులు మందలోనికి తాము ప్రవేశించుటకు అనుమతి ఇమ్మని కూడా ఆదయ్యములు బ్రతిమాలుకొనెను (మార్కు 5:12) "అగాధములో" తమ్మును పడవేయవద్దని (లూకా 8:31), కాలము రాక మునుపు తమ్మును బాధించబడుటకు పంపవద్దని యేసును బ్రతిమలాడు కొనుటయు గమనించగా ఈ దయ్యములు కేవలము యేసు కనికరము, దయ కొరకు మాత్రమే బ్రతిమలాడు కొనుచున్నవని మనము గ్రహించవలెను.

**ఇతిహాసపు కథ-4: "సాతాను ఈ లోక సంబంధమైన దేవుడుగా భూమి మీద ఉండు సర్వ విషయములు లోను అందు మానవ ప్రభుత్వములు, ప్రకృతి సహజ విపత్తులు, వినాశనములు మరియు పర్యావరణము, శీతోష్ణ స్థితి మున్నగు వాటన్నిటిని తన స్వాధీనములో ఉంచుకొని యున్నాడు."**

దైవ లేఖనములో సాతాను ఈ "లోక సంబంధమైన లేక యుగ సంబంధమైన దేవుడుగా" పౌలు తన పత్రికలలో వ్రాసి యున్నాడు ( 2వ కొరింథీ 4 : 4) మరియు " ఈ లోకాధి కారి" అని ప్రభువైన యేసు అతని గూర్చి మాట్లాడి యున్నాడు. ( యోహాను 12:31, 14:30, 16:11). సాతాను యొక్క ఈ బిరుదులను ఆధారము చేసుకొని సాతానుకు భూమిపై స్వాధీనాధికారము కలదని కొందరు ఆరోపింతురు. ఈ ప్రత్యేక ఇతిహస కథ ఒక తప్పు అంశమై యున్నదని మనమిదివరకే కొన్ని లేఖన భాగమును చూచి యున్నాము. సాతాను యొక్క అధికారము, బలము ఎంత పరిమితమై యున్నాదో మనము అర్థము చేసుకొనుటకు ఇంకా కొన్ని లేఖన భాగములు కూడా మనము చూడ వచ్చును. కేవలము నాలుగు వాక్య భాగముల మీదనే సాతాను గూర్చి మన అవగాహనలో అతడు దేవుడనియు, ఈ లోక పరిపాలకుడనియు మున్నగు వాటిని గ్రహించునప్పుడు మనము చాలా జాగ్రత్త వహించవలసియున్నాము.

బైబిలును మనము ఇంకా లోతుగా పరిశీలించుచున్నప్పుడు సాతాను ఈ

“లోకాధికారి” అని యేసు ప్రస్తావించుట మాత్రమే మనము కనుగొనక మన పరలోకపు తండ్రిని గూర్చి కూడా యేసు తెలియపర్చుచు ఆయన “ఆకాశమునకు, భూమికిని ప్రభువై యున్నాడని” గట్టిగా వక్కాణించెను (మత్తయి 11:25, లూకా 10:21). అపొస్తలుడైన పౌలు కూడా సాతానును గూర్చి ఈ లోక సంబంధమైన దేవత లేక దేవుడు అని ఉదహరించినను దేవునిని గూర్చి వ్రాయుచు ఆయన ***ఆకాశమునకును, భూమికిని*** ప్రభువై యున్నాడని తెలియపర్చెను ( అపొ కార్య 17 : 24). అపొస్తలుడైన పౌలు గాని, మన ప్రభువైన యేసు క్రీస్తు గాని, సాతానుకు ఈ భూమిపైన సర్వ స్వాధీనాధికారము లేదని వారి మాటలు రుజువు పర్చుచున్నవి. గనుక సాతాను అధికారము కేవలము కొన్ని పరిమితులలో మాత్రమే కలదు.

***లోకము, భూమి*** అను ఈ రెండు పదములకు గల వ్యత్యాసము దేవుని వాక్యములో ఒక ప్రాముఖ్యమైన బేదాలు గమనించుచున్నాము. ఈ రెండు పదములు మనము ఒకటే అను భావముతో మాట్లాడుచుండినను గ్రీకు భాషలో మటుకు ఈ రెండు వేరు వేరు భావములు గల మాటలే ఈ రెండు మాటలకున్న వ్యత్యాసము మనము సరిగా గ్రహించినచో దేవుని గూర్చిన మరియు ఈ భూమిపై సాతాను యొక్క అధికారమును గూర్చియు మన అవగాహన ఎంతో నాటకీయమైన రీతిగా వృద్ధి పొందును.

దేవుని గూర్చి యేసు ప్రభువు మాట్లాడినప్పుడు దేవుడు తండ్రియై యున్నాడనియు మరియు **సమస్త భూమికి** ఆయన ప్రభువై యున్నాడనియు మాట్లాడెను. భూమి అను ఈ పదము గ్రీకు భాషలో జియి(ge) అనగా భౌతిక మైన భూగోళము దానిపై మనము నివసించుచున్నాము. ఈ పదములో నుండియే ఇంగ్లీషు మాట జియోగ్రఫీ అను పదము వచ్చెను.

అలాగే దానికి వ్యతిరేకమును యేసు సాతానును గూర్చి చెప్పుచు, ఈ ***లోక*** అధికారి అని చెప్పెను. ఇక్కడ ఉపయోగించబడిన గ్రీకు పదము లోకము అను మాటకు కొస్మోస్(kosmos) దాని అర్థము మౌళికముగా ఒక క్రమము లేక ఒక ఏర్పాటు. ఇది కేవలము ప్రజలకు సంబంధించిన మాటయే గాని భౌతికముగా భూగోళమునకు సంబంధించిన మాట కాదు. అందువలననే క్రైస్తవులు సాతానును గూర్చి మాట్లాడునప్పుడు అతడు ఈ యుగసంబంధమైన లేక ఈ లోక సంబంధమైన దేవుడుగా పిలవబడుచున్నాడు. ప్రస్తుతము ఈ ప్రపంచముపై దేవుని సంపూర్ణమైన స్వాధీనములో లేదు. ఎందుకనగా ఈ లోకము లోని జనులందరు దేవుని స్వాధీనములో నున్నవారు కాదు. తమ మీద యజమానుడు ఎవరో నిర్ణయించు కోవలసిన అవకాశము లేక స్వేచ్ఛ దేవుడే మానవులకు యిచ్చియున్నారు. లోకములో అనేకులు సాతానుకే తమ విధేయతను ప్రకటించునట్లు నిర్ణయమును తీసుకొని యున్నారు. మానువునికి ఇవ్వబడిన నిర్ణయమును తీసుకొని యున్నారు. మానవునికి ఇవ్వబడిన చిత్త స్వాతంత్ర్యము దేవుని ప్రణాళికలో ఒక భాగము.

లోకము అను మాటకు పౌలు వేరొక పదమును ఉపయోగించి యున్నారు. గ్రీకు మాట (aion) ఈయాన్, ఈ ***లోక*** సంబంధమైన దేవత అని పౌలు వ్రాసినప్పుడు ***ఈయాన్***

అను పదము ఎల్లప్పుడును కాలపరిమితిని తెలియచేయు ***యుగము*** అను పదముగా తర్జుమా చేయబడెను. సాతాను ఈ ప్రస్తుత యుగపు దేవుడు లేక దేవత దీని యంతటి భావమేమైయున్నది.

మనము నివసించుచున్న ఈ భూమి భౌతికముగా ఒక భూగోళమై యున్నది. ***లోకము*** అను పదమును మనము ఉపయోగించుటలో ఈ భూమిపై ఉండు మానవులందరు అని అర్థము అనగా క్రీస్తును నమ్మి ఆయనను సేవించకుండా కేవలము లోక సంబంధమైన ఆశలు, అభిప్రాయములలో జీవించుచున్నారు. వారు సాతానును సేవించుచు సాతాను చేత కలిసి భూయిష్టము చేయబడిన పాప వ్యవస్థలో చిక్కుకొని పోయిన వారు ఇట్టి వారు సాతానును సేవించువారై యున్నారు. క్రైస్తవుని గూర్చి వ్రాయబడిన మాట ఏదనగా మనము "లోకములో" ఉన్నాము. ఆయనను మనము "లోక సంబంధులము" కాము (యోహాను 17:11,14). చీకటి సంబంధమైన రాజ్యమునకు పౌరులై ఆ రాజ్య సంబంధుల మధ్య మనము జీవించుచుండినను మనము దేవుని రాజ్యము అనగా వెలుగు రాజ్యమునకు సంబంధించిన వారమైయున్నాము.

ఇప్పుడు మరియొక జవాబును చెప్పగల స్థితిలో ఉన్నాము. దేవుడు సర్వ భూమిని తన స్వాధీనమందుంచుకొని సర్వాధికారియై యున్నాడు. అయితే సాతాను దేవుని అనుమతి చొప్పున ఈ "లౌకిక వ్యవస్థ" అను దానిని తన స్వాధీనములో ఉంచుకొని ఈ అంధకార రాజ్య సంబంధులైన వారిని మాత్రము తన ఆధీనములో ఉంచుకొని యున్నాడు. అందువలననే అపొస్తలుడైన యోహాను వ్రాయుచు "లోకమంతయు (భూమి అంతయు కాదు) దుష్టుని ఆధీనమందున్నదని చెప్పెను (1యోహాను 5:19).

అనగా ఈ ***లోకములోని*** లేక ఈ ***లౌకిక వ్యవస్థలోను*** దాని విధానములోను దేవునికి ఏ మాత్రము అధికారము లేదని చెప్పజాలము. దానియేలు చెప్పినట్లు "దేవుడు మానవ రాజ్యములన్నిటి పైన పరిపాలనను చేయుచున్నాడు. ఆ అధికారము ఆయన ఎవ్వరికి ఇవ్వ ఇచ్ఛ యించునో వారికి ఆయన ఇచ్చును" (దానియేలు 4:25). ఆయన ఎవరిని తగ్గింపగోరునో వారిని తగ్గించును ఎవరిని హెచ్చింపగోరునో వారిని హెచ్చించును. "మానవ రాజ్యములన్నిటి పైన ఆయన సార్వభౌముడుగా" పరిపాలన చేయుచున్నాడు. ఎవరు దేవునికి వ్యతిరేకులై తిరుగుబాటు చేసియున్నారో వారిపై సాతాను అధికారముతో పరిపాలించునట్లు సర్వాధికారియైన దేవుడు అనుమతి నిచ్చుచున్నాడు.

## శోధనల కాలములో సాతాను యేసుకు ఇవ్వజూపిన లోకాశలు

భూమి, లోకము అను ఈ రెండు మాటలు మధ్య ఉన్న భావములోని వ్యత్యాసము లేక తేడా మనము గ్రహించినచో అరణ్యములో యేసు పొందిన శోధనలను గూర్చి సరిగా అర్థము చేసుకొనుటకు మనకు సహాయకరముగా ఉండును. " ఒక్క క్షణకాలములో సాతాను ఆయునకు ఈ లోక రాజ్యములన్నిటిని, ఆయునకు చూపించెను''. మానవ ప్రభుత్వములన్నిటిపైన యేసుకు రాజకీయ సంబంధమైన ఉన్నత పదవి యేసుకు ఇత్తునని అనగా ఒక దేశ రాష్ట్రపతి గాను, ప్రధాన మంత్రిగానో, అధ్యక్షుడిగానో చేతునని సాతాను చెప్పలేక పోయెను. ఎందుకనగా ఒకరిని పదవిలోనికి హెచ్చించుట గాని, పీఠము నుండి క్రిందికి

పడ(ద్రోయబడుట గాని దేవుడు మాత్రము చేయగలడు గాని సాతాను వలన కాదు.

ఈ అంధకార సంబంధమైన ఈ అధమ స్థాయిలో నున్న రాజ్యముల లౌకిక పరమైన చిన్న చిన్న రాజ్యముల పరిస్థితులను సాతాను యేసుకు చూపెను. అనగా ప్రపంచములోని ఆయా పరగణాలను లేక ఆయా ప్రదేశముల సరిహద్దులలో ఉండు దురాత్మల యొక్క అధికార పరంపరను యేసుకు చూపించి ఈ అంధకార రాజ్యములను తను ఏలాగు పరిపాలించుచున్నాడో దేవునికి అవిధేయులైన మనుష్యులపై తానెట్టి అధికారము చేయుచున్నాడో అది మాత్రమే యేసుకు చూపగలిగెను. చెడు తనము దుర్మార్గత ప్రాబల్యత క్రింద ఉన్న తన స్వాధీనము లోని అంధకార రాజ్యమునకు మట్టుకే సాతాను యేసుకు ఇవ్వజూపెను. అనగా దేవునికి వ్యతిరేఖముగా తిరుగు బాటు చేయు ఉద్యమములో యేసుకూడా సాతానుతో విజ్జోడుగా ఉండవలెనని సాతాను యొక్క కోరికలో, సాతాను యొక్క చీకటి రాజ్యములకు సాతాను తర్వాత అధికారములో 2వ స్థానములో యేసు ఉండవలెనని సాతాను కోరియున్నాడు.

## భూ సంబంధమైన మానవ ప్రభుత్వములపై దేవుని అధికారము

భూ సంబంధమైన మానవ ప్రభుత్వములపై దేవుని యొక్క అధికారమును గూర్చియు మరియు పరిమితులలో గల సాతాను యొక్క అధికారమును గూర్చియు స్పష్టముగా మనం కూడ గ్రహించవలసి యున్నాము. రక్షణ పొందనట్టి మనుష్యులపైన సాతానుకు ***కొంత మట్టుకు*** అధికారము కలదు. అయితే దేవుడు మానవ సంబంధమైన ప్రభుత్వములన్నిటి పైన, అధికారులందరిపైన ఆయన సార్వ భౌమ అధికారమును కలిగియున్నాడు. దేవుడు ఎంత వరకు అనుమతినిస్తే సాతాను అంత పరిధిలోనే తన అధికారమును మానవులపై, ప్రభుత్వములపై చెలాయించును.

దానియేలు యొక్క వృత్తాంతములో రాజైన నెబుకద్నెజరుతో ఆయన పలికిన మాటలు మనము ఇంత క్రితము పరిశీలించి యున్నాము. మన మనస్సులు ఇంకా వెలుగులో నింపబడునట్లు మనము మరికొంత వివరముగా దీనిని చూచెదము. మహా రాజైన నెబుకద్నెజరు గర్వముతోను, అతిశయముతోను తన్ను తాను హెచ్చించుకొని తన శక్తి బలము తాను సంపాదించిన అనేక ఆధిక్యతలను బట్టి ఎంతగానో ఉప్పొంగుచు హెచ్చుంచుకొను చుండగా అతడు బహుగా తగ్గించబడి బహు దీన స్థితిలోనికి అణగ ద్రొక్కబడి "సర్వోన్నతుడైన దేవుడు మానవ రాజ్యములన్నిటిపైన పరిపాలన చేయుచున్నాడనియు, ఆ రాజ్యాధికారము ఎవరికి ఇయ్య ఇచ్ఛయించునో వారికిచ్చుచు తన్ను తాను తగ్గించుకొని వినయముగా ఉండు వారికి ఆయన అనుగ్రహించువాడని నెబుకద్నెజరు తెలుసుకొను వరకును అతనిని అణచి ఉంచెను" (దానియేలు 4:17). రాజైన నెబుకద్నెజరు రాజకీయముగా అంత ఔన్నత్య స్థితికి వచ్చుటకు దేవుడే కారణము. భూ సంబంధమైన రాజులు రాజ్యాధికారమునకు హెచ్చింపబడుట కేవలము దేవుని చిత్తమే. భూ రాజులను గూర్చి పౌలు వ్రాయుచు "దేవుని వలన ఇవ్వబడినదే గాని ఏ అధికారమైనను కేవలము దేవుడు నియమించినదే" (రోమా 13:1).

దేవుడు ఈ మాహా విశ్వమంతటి పైన సర్వోన్నతమైన అధికారము ఆది నుండియు

కలిగియున్నాడు. ఎవరికైనను అధికారము కలిగియుంటే దేవుడు తన అధికారములో నుండియే వారికిచ్చుట లేక దేవుని అనుమతి మీదనే వారికిచ్చుట జరుగుచున్నది.

అట్లయితే దుష్టులైన పరిపాలకుల విషయము ఏమైయున్నది ? వారు కూడ దేవుని వలననే నియమింపబడి యున్నారని పౌలు భావించుచున్నాడా ? అవును కొన్ని పర్యాయములు దేవుడు అట్లు చేయును. ఫరోను గూర్చిన లేఖన భాగమును గూర్చి పౌలు ప్రస్తావించుచు " నేను నీ యందు నా బలము చూపుటకును నా నామము భూ లోకమందంతట ప్రచురమగుటకును అందు నిమిత్తము నిన్ను నియమించితిని." అని ఫరోను గూర్చి లేఖనము చెప్పుచున్నది. తనను తాను మహిమపర్చుకొనుటకు కఠిన హృదయుడైన ఫరోను దేవుడు సింహాసనాధికారమునకు హెచ్చించెను. కఠిన హృదయుడై సింహాసనాధికారమందు కూర్చున్న ఫరోకు దేవుడు ఆయన సర్వాధికారి అని తెలుసుకొనే అవకాశము కలుగజేసెను.

పిలాతుతో యేసు మాట్లాడుచుండినప్పుడు ఇదే విషయము విదితమగుచున్నది. పిలాతు అడిగిన ప్రశ్నలకు యేసు ప్రత్యుత్తర మియ్యకుండుట చూసి అప్పుడు యేసుతో పిలాతు ఇట్లనెను, "నీవు నాతో మాట్లాడవా ? నిన్ను విడిపించుటకు నాకు అధికారము కలదనియు నీవు ఎరుగవా? నిన్ను సిలువవేయుటకు నాకు అధికారము కలదనియు నీవు ఎరుగవా? అనెను.

అప్పుడు యేసు పిలాతుకు ప్రత్యుత్తరమిచ్చుచు-‘‘***పై నుండి ఇవ్వబడితే గాని*** నీకు నాపై ఎట్టి అధికారము లేదు" (యోహాను 9:11). పిలాతు యొక్క పిరికి తనపు చర్యను యేసు ఎరిగి యుండియు యేసు సిలువలో చనిపోవుటకు అప్పగించునట్లు దేవుడు అనాద కాల ప్రణాళిక నెరవేర్చబడుటకు పిలాతును హెచ్చించెను.

తన ఉగ్రతను వారిపై కుమ్మరించునట్లు దుష్టులైన మనుష్యులను పరిపాలించునట్లు దుర్మార్గులైన ఏలికలను దేవుడు ఉపయోగించుకొనునట్లు పాత నిబంధన చరిత్ర గ్రంథములలో మనము చదువుచున్నాము. పా॥ ని ॥ లో ఉదహరించబడిన అనేక దేశములు, జనాంగములపైన దేవుని న్యాయ తీర్పులను అమలు చేయుటకు నెబుకద్నెజరు అను చక్రవర్తిని దేవుడు వాడుకొనెను.

దేవుడు అత్యధికమైన ఉన్నత స్థానమునకు హెచ్చించిన లేక అతి నీచమైన అట్టడుగు స్థానములకు క్రిందకి పడద్రోసిన రాజ్య పరిపాలకులను గూర్చిన ఉదాహరణలు బైబిలులో చాలా ఎక్కువ కలవు. నూతన నిబంధనలో కూడా ఒక ఉదాహరణగా దేవునిని ఏ మాత్రము మహిమ పరచని హేరోదును గూర్చి మనము చదువుచున్నాము. అతడు మాట్లాడుచున్నప్పుడు "ఇది దేవుని స్వరమే కాని మానవ స్వరము కాదు!" అని ప్రజలు కేకలు వేయుచు నుండిరి (అపొ.కా 12:22).

దాని పర్యాయవ సానముగా "దేవుని దూత హేరోదును మొత్తినందున అతడు పురుగులు పడి చచ్చెనని వ్రాయబడినది" (అపొకా 12:23).

హేరోదు నిస్సందేహముగా సాతాను రాజ్యము యొక్క పౌరుడే అనియు దేవుని

యొక్క శిక్ష పరిధికి ఏ మాత్రము వెలుపట లేడనియు, దేవుడు నేటి భూ సంబంధమైన ఏలికలలో ఎవరినైనను అతి సునాయాసముగా పీఠము నుండి క్రిందికి పడద్రోయగలడని మనము గ్రహించగలము.[89]

## దేవుని వ్యక్తిగతమైన సాక్ష్యము

భూ సంబంధమైన మానవ రాజ్యములకై సార్వభౌమిక అధికారము కలిగిన దేవుడు యిర్మియా ప్రవక్త ద్వారా ఏమి సెలవిచ్చుచున్నాడో మనము చూచెదము

> ఇశ్రాయేలు వారలారా ఈ కుమ్మరి మంటికి చేసినట్లు నేను మీకు చేయలేనా! యిదే యెహోవా వాక్కు - జిగటమన్ను కుమ్మరి చేతిలో ఉన్నట్టుగా ఇశ్రాయేలు వారలారా, మీరు నా చేతిలో ఉన్నారు. దాని పెల్లగింతుననియు, విరుగగొట్టుదు ననియు, నశింపజేయుదుననియు ఏదోయొక జనమును గూర్చి గాని రాజ్యమును గూర్చి గాని నేను చెప్పి యుండగా ఏ జనమును గూర్చి నేను చెప్పితినో ఆ జనము చెడుతనము చేయుట మానిన యెడల నేను వారికి చేయ నుద్దేశించిన కీడును గూర్చి సంతాపపడుదును. మరియు కట్టెదననియు, నాటెదననియు ఒక జనమును గూర్చి గాని రాజ్యమును గూర్చి గాని నేను చెప్పి యుండగా ఆ జనము నా మాట వినకుంటే నా దృష్టి కీడు చేసిన యెడల దానికి చేయదలచిన మేలును గూర్చి నేను సంతాపపడుదును" (యిర్మియా 18:6-10).

సాతాను యేసును అరణ్యములో శోధించినప్పుడు భూ సంబంధమైన మానవ, రాజకీయ పరమైన రాజ్యములన్నిటిపైన అధికారము ఆయన కిచ్చెదనని చెప్పెను. కాని ఆలాగు సాతాను చేయగలిగెనా లేక ఇవ్వగలిగెనా? యేసుకు అతడు ఇవ్వజూపిన ఈ రాజ్యములన్నియు సాతాను యొక్క అంధకార సంబంధమైన రాజ్యములే.

మానవ ప్రభుత్వములపై సాతానుకు అధికారము **ప్రభావము** కలిగియుండునా? అవును, రక్షణ పొందని వారిపైన సాతానుకు అధికారము కలిగి యుండును. ఎందుకనగా

---

[89] మనము ప్రభుత్వాధి కారుల కొరకు ప్రార్థన చేయవలసిన అవసరత లేదని భావము ఇందులో లేదు. ఎన్నికలలో ఓట్లు వేయుట వలన దేవుడు మన మీద పరిపాలకులు ఉండుటకు ఎవరిని హెచ్చించినో తెలుసుకొనుట మాత్రమే కాదు, ప్రజా స్వామ్యములో దేవుని ఉగ్రత ప్రత్యేకమైన రీతిగా చూపబడును. దుష్టులైన ప్రజలు దుర్మార్గులైన నాయకులను ఎన్నుకొన్నట్లు మనము నీతి మంతులైన వారిని ఎన్నుకొనుటకు ఓట్లు వేయుదము. పా॥ని॥లోను మరియు నూ॥ని॥లోను ప్రభుత్వాధికారులైన మన నాయకుల కొరకు మనము ప్రార్థించుట అవసరమై యున్నదని మనము చదువుచున్నాము (యిర్మి 29:7; 1 తిమోతి 2:1-4). దేవుడు ప్రభుత్వాధికారములో ఎవరిని నిర్ణయించినో అది మన ప్రార్థనల ప్రభావము వలన కొంత వరకు జరుగును. దుష్టులైన ప్రభుత్వాధికారులను దేవుని న్యాయతీర్పు అమలు చేయుటకు కొన్ని పర్యాయములు దేవుడు పీఠము మీదికి ఎక్కించును. ఎందుకనగా అనేక దేశములు, జనాంగములు దేవుని న్యాయ తీర్పు క్రింద శిక్షించబడవలసియున్నది. అయితే మనము ప్రార్థన చేయుట వలన దేవుడు దయ చూపును, మనము శిక్షింపబడవలసినంత కంటే ఎక్కువగా శిక్షింపబడక మన సొంత దేశము మీద కొంత దయ చూపబడును.

రక్షణ పొందని వారందరిపై సాతాను ప్రభావము ఆ ప్రజలపై యుండును. ఎందుకనగా సాతాను వారి ఆత్మలపై నాయకుడు అయితే దేవుడు ఎంత వరకు సాతానుకు అధికారమునకు అనుమతి నిచ్చునో అంత వరకు మాత్రమే అతని అధికార ప్రభావముండును. ఎప్పుడు దేవుడు చిత్తమైతే అప్పుడు సాతాను ప్రణాళికలను, పథకమును దేవుడు విచ్ఛిన్నము చేయగలరు. అపొస్తలుడైన యోహాను ప్రకటన గ్రంథము 1 : 5 లో వ్రాయుచూ "యేసు భూ రాజుల అందరిపై అధిపతి అని వ్రాసియున్నాడు."

## ప్రకృతి భీభత్సములు వాతవరణ వైపరిత్యములు సాతాను కలుగచేయగలడా?

సాతాను ఈ "లోక సంబంధమైన దేవుడై" ఈ భూ సంబంధమైన వాతవరణమును ప్రకృతి సహజ సంపదయైన భూ కంపములు, వరదలు, కరవు, తుఫాను మున్నగు వాటిని కలుగజేయు అధికారము కలిగియున్నాడు. లేఖన భాగము దీనిని మనకు తెలియ పర్చుచున్నదా? మనము కడు జాగ్రత్తగా పరిశీలించిన యెడల ఈ వాతావరణ ప్రకృతి వైపరీత్యములకు కారణము సంపూర్ణముగా అతినినే బాధ్యునిగా చేయలేము. లేఖనము ఏమి చెప్పుచున్నదనగా " దొంగ దొంగతనమును, హత్యను, నాశనమును చేయుటకే వచ్చును గాని మరి దేనికి రాడు" (యోహాను 10:10). తరచుగా సాతానును గూర్చి ప్రజలు దొంగతనము జరిగినప్పుడు, హత్య చేయబడినప్పుడు, నాశనము చేయబడినప్పుడు సాతాను వలనే కలిగినదని రుజావు పర్చుటకు ప్రయత్నింతురు. బైబిలును మనమింకా లోతుగా పరిశీలించినప్పుడు చంపుట, నాశనము చేయుట దేవుడు కూడా చేయుచుండును. ఈ క్రింద ఇవ్వబడిన అనేక ఉదహరణలలో ఈ మూడు ఉదాహరణలను గమనింతుము

> ఒక్కడే ధర్మశాస్త్రమును నియమించి న్యాయమును విధించువాడు, ఆయనే రక్షించుటకును నశింపచేయుటకును శక్తి మంతుడై యున్నాడు, పరునికి తీర్పు తీర్చుటకు నీ వెవడవు
> ( యాకోబు 4 : 12)
>
> ఎవరికి మీరు భయపడవలెనో మీకు తెలియ జేయుదును, చంపిన తరువాత నరకంలో పడద్రోయగల శక్తి గల వానికి భయపడుడి, ఆయనకే భయపడుడని మీతో చెప్పుచున్నాను (లూకా 12:5).
>
> మరియు ఆత్మను చంపనేరక దేహమునే చంపు వారికి భయపడకుడి, గాని ఆత్మను దేహము కూడా నరకములో నశింపచేయగల వానికి మిక్కిలి భయపడుడి (మత్తయి 10:28).

చంపుటయందును, నాశనము చేయుట యందును కేవలము సాతాను మాత్రమే పని కలిగి యున్నాడని మనము చెప్పిన యెడల, మనము తప్పుగా గ్రహించుచున్నాము. దేవుడు అనేక మందిని చంపుట లేక నాశనము చేయుట చేయుచున్నాడని బైబిలులో అనేక ఉదాహరణలు కలవు.

యేసు ప్రభువు వారు ***సాతానును గూర్చి చెప్పుచు దొంగ దొంగతనమును, హత్యను నాశనము చేయుటకు వచ్చు చున్నాడని*** చెప్పిన మాటలను మనము గమనించిన యెడల యేసు పలికిన వాక్యములను మరియొక సారి పరిశీలించుట ఆవశ్యకము. యేసు పలికిన ఈ మాటలకు ముందు పై నున్న వచనములలో "నాకు ముందుగా వచ్చిన వారందరును దొంగలును దోచు కొనిన వారునైయున్నారు. వారు గొఱ్ఱెల స్వరమును ఏమాత్రము వినరు" (యోహాను 10:8). యేసు (యోహాను 10:1-15)లో తాను మంచి కాపరిని అని దాని మీద ఆయన చేసిన బోధ బోధను బట్టి మనము స్పష్టముగా గ్రహించునది ఏమనగా ***దొంగ, దోచుకొను*** వారు అను పదములు అబద్ధ బోధకులు వేషధారులైన మత నాయకులను ఉద్దేశించి పలికిన మాటలు.

## ప్రకృతి సంబంధమైన బీభత్సములు, వాతావరణ సంబంధమైన ఉపద్రవములు మున్నగు వానిని గూర్చిన వివిధ అభిప్రాయములు

ఒక పెద్ద తుఫాను లేక భూకంపము సంభవించినప్పుడు దేవుని యందు నమ్మిక విశ్వాసము కలిగిన వాని మనస్సులో కొన్ని సందేశములు ఉత్పన్నమగును: "ఈ ప్రమాదములన్నిటికిని ఎవరు కారణము ?" బైబిలు నమ్ము విశ్వాసులకు రెండే కారణములు కనిపించును. అది దేవుడు లేక సాతాను ఈ ఉపద్రవములకు కారణమని తలంతురు.

కొందరు వెంటనే అభ్యంతరముచెప్పి, "మనము నిందించవలసినది దేవునిని కాదు కాని ప్రజలనే మనము నిందింపవలెను" ఎందు కనగా ప్రజల పాపముల వలననే ఇటువంటి దుస్థితి సంభవించినదని తలంతురు.

ఈ తుఫానులు భూకంపము మానవ పాపములపై దేవుని ఉగ్రతగా అవి పంపబడినప్పుడు నిశ్చయముగా మనము దేవునికి తిరుగుబాటు చేసిన మానవులనే మనము ***నిందించ*** వలెను. అయినప్పటికి ఆయన ఆజ్ఞలేకుండా ఈ ప్రకృతి ఉపద్రవములు సంభవింప నేరవు గనుక దేవుడే దానికి **బాధ్యత** వహింపవలెనని చెప్పుదురు.

లేదా, పాపుల యెడల తన తీర్పును కనబరచు నిమిత్తం దేవుడు ఈ భూకంపములు మరియు తుఫానును కలుగచేయుటకు **సాతానుకు అనుమతించిన** యెడల అప్పుడు మనము సాతానుడే ఇవి కలుగజేసెను కాని వీటన్నిటికి దేవుడే బాధ్యుడు అని అంటాము. ఎందుకనగా ఇవన్నియు కలుగుటకు ఆయనే సాతానుడిని అనుమతించాడు, మన పాపము పట్ల దేవుని ప్రతిస్పందన కారణంగానే ఇవన్నియు సంభవిస్తున్నవి.

దేవుడే గాని, సాతాను గాని ఈ తుఫానులు, భూ కంపములు వచ్చుటకు వారేమాత్రము కారణము కాదని కొందరు చెప్పుచు "పాపము వలన పతనమైన ఈ లోక వ్యవస్థలో ఇది ఒక ప్రకృతి సంబంధమైన నియమము లేక ధర్మము" దాని ప్రకారమే ఇవన్నియు సంభవించుచున్నవి. ఎట్లయినను పాపాత్ములైన మనుష్యులే దీనికి కారణము అని మానవులనే నిందించుటకు ప్రయత్నించుదురు గాని దేవునిని ఈ విషయములో మినహాయింతురు. "ఈ తుఫానులు, భూ కంపములు" ఇవి మానవులు కలిగించలేరు మనుష్యులు కోకొల్లలుగా

అబద్ధములు చెప్పినప్పుడు తుఫానులు రావు, మనుష్యులు నీతిని విడిచిపెట్టి అసభ్యకరముగా వ్యభిచార పాపము నందు నిమగ్నమగుట వలన భూ కంపములు కలుగ నేరవు.

అట్లు కాదు గాని మానవుల పాపములకును, తుఫానులకును ఒక వేళ ఏదైనా సంబంధముండిన యెడల అందులో దేవుని జోక్యము ఉండును. ఎందుకనగా తుఫానులు పాపాలుపై దైవోగ్రత యొక్క తీర్పు ఫలితముగా కలుగును. ఒక వేళ తుఫానులు వాటంతట అవే సంభవించునని దేవుని అనుమతి లేకుండా అని సంభవించవు. ఈ విధముగా దేవుని జోక్యము ప్రకృతి ఉత్పావములలో ఉండును.

పాపములకును ప్రకృతి బీభత్సములకును సంబంధము లేనట్లయితే దేవుడు సృజించిన ప్రకృతి ఈ భూ ప్రపంచము ఎక్కడనో కొన్ని లోపములు ఉండి ఉండవలెను. గనుకనే భూమి యొక్క కేంద్ర భాగములోను కలుగు మార్పులు దాని ఉపరితలముపై సంభవించు తీవ్ర పరిణామములు వాతావరణ శీతోష్ణస్థితి పరిస్థితులలో కలుగు మార్పులు వీటన్నిటి విషయములో దేవుడు సృష్టికర్తగా ఆయనే బాధ్యత వహించు తద్వారా ప్రజలు ఇట్టి వినాశమునకు లోనగుట జరుగుచున్నది.

## భూమి యొక్క పర్యావరణమునకు మాతృ స్వభావము లేదు

ఈ ప్రకృతి ఉత్పాతములు ఎందుకు సంభవించును అను దానికి జవాబు రెండు విధములుగా చెప్పవచ్చును. దేవుడు గాని లేక సాతాను గాని బాధ్యలగుదురు. దేవుని వాక్యములో సరియైన జవాబును మనము చూచిన పిమ్మటనే సరియైన తీర్మానములకు రాగలుగుదుము. ప్రకృతి వైపరిత్యములకు సాతానే కారణమని చెప్పినప్పుడు దేవుడు సాతానును నిలువరించగలడు లేక నిలువరించ లేక పోవును. దేవుడు సాతాను వలన కలిగెడి భయంకరమైన ప్రకృతి విపరీతములను ఆపగలిగి యుండియు ఆపలేక పోయినప్పుడు ఆయన కొంత వరకు బాధ్యుడని చెప్పవలెను. ఎందుకనగా ఆయన అనుమతి లేకుండా ఈ ప్రకృతి బీభత్సములు జరిగియుండ నేరవు.

ఒక వేళ దేవుడు సాతానును ఈ ప్రకృతి ప్రమాదము చేయనీయకుండా ఆపలేకపోయినచో ఆపవలెనని దేవుడు కోరినను అట్టి అవకాశము దేవునికి కలదా?

సాతాను వలన కలుగు ఈ బీభత్సములను దేవుడు ఆపలేక పోయినచో సాతాను దేవుని కంటే బలవంతుడని చెప్పవచ్చును. దేవుని కంటే సాతానే చాలా చురుకైన వాడని తలంచవచ్చును. "ఆదాము పతనములో సాతాను లాభము పొందినాడు" అను సిద్ధాంతమునకు ఇది దాన్ని బలపర్చునట్లు అగును. ఆదాము యొక్క లీజు హక్కను సాతాను దొంగిలించినాడు గనుక భూమి మీద ఎట్టి వినాశనకరమైన పరిస్థితులను జరిగింపగలడని వారనుకొందురు. ఆదాము యొక్క లీజు హక్కును దేవుడు గౌరవించుచు సాతాను చేయు ప్రతి దుర్మార్గతను దేవుడు ఆప జాలక యుండును. సాతాను దేవుని కంటే చాలా తెలివి గలవాడై దేవుడు చేయ నుద్దేశించిన దానిని చేయనీకుండా, తాను చేయగలిగిన దుర్మార్గము చేయుటకు సాతానుకున్న అవకాశమును దేవుడు దూరదృష్టితో చూచి అతనిని నిలువరింపలేక పోవును. అయితే సాతాను

కంటే దేవుడు చాలా గొప్ప జ్ఞానము గలవాడు.

సాతాను తాను "లాభప్రాప్తి" పొందెను అను సిద్ధాంతమును నిజమైన యెడల అతను ఈ పాటికే భూమిని సర్వ నాశనము చేసి దానిని పాడుదిబ్బగా చేసి యుండును. ప్రపంచములో అత్యధిక సంఖ్యాకులైన క్రైస్తవులను అతడు ఈ పాటికే బహు హింసల పాలు చేయుటకు గురిగా చేసుకొని యుండును ( "అత్యధికులైన క్రైస్తవులను ఆలాగు నాశనము చేయుటకు దేవుడు వారిని గురి దిబ్బగా సాతాను చేత ఎంచకొన బడుటకు" దేవుడు అంగీకరించి యుండడు అని కొందరు అనుకొన వచ్చును. దేవుని అనుమతి ప్రకారము లేకుండా సాతాను ఏ విధమైన కార్యక్రమముచేయలేడని మీరింతకు ముందే గ్రహించి యున్నారు).

మనము రెండు ప్రశ్నలకు, రెండు జవాబులుకు అవకాశమున్నట్లు చూచియున్నాము (1) ఈ భూ కంపములు తుఫానులు దేవుడు కలిగించవచ్చును (2) సాతాను **దేవుని అనుమతితో** వాటిని కలిగించవచ్చును.

ఈ రెండు జవాబులలో ఏది సరియైనదో, సరి కాదో మొత్తము మీద చివరిగా దేవుడిదే బాధ్యత అని గ్రహింపవలెను. కొంత మంది ప్రజలు ఈలాగు చెప్పిఉండవచ్చును, "దేవుడు ఈ తుఫానును పంపియుండలేదు గాని దేవుని అనుమతితో సాతానే దీనిని కలుగజేసెను." అని అందురు. మరి కొందరు అనుకున్నట్లుగా దేవుడు ఈ వృత్తాంతమంతటిలో వెలుపట ఉంచలేదు. సాతానును ఈ తుఫాను కలుగజేయకుండా దేవుడు ఆపవచ్చును. తను కోరినా కోరక పోయినా దేవుడు సాతానును ఆపగలడు గనుక బాధ్యత దేవునిదే అగును. తన పాప కార్యము చేత దేవుని యెదుట తిరుగుబాటు చేయు మానవులను ఈ తుఫానులు, ఈ బీభత్సములను బట్టి నిందించవలసి యుండును. (అయితే వారి పాపముల శిక్షాఫలితముగా దేవుడు ఈ తుఫానులను తాను పంపియుండవచ్చును లేక దేవుని తీర్పు లేక ఉగ్రత పాపము మానవులపై చూపించుటకు అనుమతి ఇచ్చి యుండవచ్చును). ఏది ఏమైనను దేవుని బాధ్యత కూడా ఇందులో కొంత ఉన్నది.

## లేఖనముల సాక్ష్యము

"ప్రకృతి భీభత్సములను" గూర్చి లేఖనములు ఏమిచెప్పుచున్నవి? దేవుడు గాని సాతాను గాని వాటిని కలుగజేయుచున్నవని బైబిలు తెలుపుచున్నదా? భూ కంపములను గూర్చి మొదట ఆలోచించుదాం, అవి ఎంతో ఎక్కువ జరిగినట్లు బైబిలు తెలుపుచున్నది గదా?

పాపాత్ముల కొరకు దేవుని ఉగ్రత తీర్పులు వారిపై భూకంపముల రూపములో జరుగుచున్నవని లేఖనము చెప్పుచున్నది. "దేవుని ఉగ్రత ***భూకంపముల*** వలన దేశములో జనాంగములు దేవుని క్రోధమునను భవించుచున్నవని యిర్మీయా గ్రంధములో చదువుచున్నాము" (యిర్మీయా 10:10).

యెషయా హెచ్చరించున దేమనగా,

ఉరుముతోను ***భూకంపముతోను***, మహాశబ్దముతోను సుడిగాలి

తుఫాను తోను, దహించు అగ్ని జ్వాలల తోను, సైన్యముల కధిపతియగు యెహోవా దానిని శిక్షించును (యెషయా 29:6).

మోషే దినములను మనము తిరిగి జ్ఞాపకము చేసికొనిన యెడల భూమి నోరు తెరచి, కోరహును మరియు తిరుగుబాటు చేసిన తదితరులు అతనిని వెంబడించినవారిని భూమి మ్రింగివేసెను (సంఖ్యా 16:23-34). ఇది స్పష్టముగా దేవుని న్యాయ తీర్పైయున్నది. భూ కంపములను గూర్చిన యితర ఉదాహరణలు దేవుని తీర్పును గూర్చినవి, యెహెజ్కేలు 38:19, కీర్తన 18:7, 77:18, హగ్గయి 2:6, లూకా 21:11, ప్రకటన 6:21, 8:5, 11:13, 16:18.

కొన్ని భూకంపములు లేఖనములలో వ్రాయబడిన ప్రకారము అవి దేవుని న్యాయ తీర్పువలన గాక, దేవుని వలననే జరిగినవి. మత్తయి సువార్త ప్రకారము యేసు మరణించినప్పుడు ఒక భూకంపము సంభవించినది (మత్తయి 27 : 51,54), మరియు ఆయన పునరుత్థానుడై లేచినప్పుడు జరిగినది (మత్తయి 28:2). ఈ భూకంపములు సాతాను వలన కలిగినవా ?

అర్ధ రాత్రి వేళ పౌలు, సీలలు దేవుని స్తుతించుచు పాటలు పాడినప్పుడు ఫిలిప్పీ చెరసాలలో "అకస్మాత్తుగా గొప్ప భూకంపము కలిగెను. చెరసాల పునాదులు కదలిపోయెను. అకస్మాత్తుగా చెరసాలతలుపులన్నియు తెరుచుకొనెను. ప్రతి వారి సంకెళ్ళు వారి చేతుల నుండి ఊడిపోయెను. (అపొ 16 :26). సాతాను యీ భూకంపము కలిగించెనా ? అట్లు కాదు. చెరసాల అధికారి దేవుని శక్తిని చూచి అతడే ఈ సంభవమునకు సాక్షియాయెను. అపొస్తలులకార్యముల గ్రంధ మందు యిది మాత్రమే దేవుడు కలుగచేసిన భూకంపము కాదు (అపొస్తలుల కార్యములు 4:31).

ఒక ప్రదేశములో భూకంపము సంభవించునని కొందరు మంచి క్రైస్తవులు, ఆ ప్రదేశమునకు వెళ్ళి సాతానుతో "ఆత్మీయ పోరాటము" జరిగించుటకు వెళ్ళియుండిరి. వారి తలంపులోని తప్పుభావమును మీరు గ్రహించితిరా? దాని బదులు ఆప్రాంత ప్రజల నిమిత్తము **దేవుడు దయచూపు** నట్లు ***ప్రార్థించుట*** యుక్తముగా నుండును గదా ! వారు కేవలము ప్రార్థించినట్లయితే అంత డబ్బు ఖర్చు బెట్టి ఆభూకంపమువచ్చు ప్రదేశమునకు ప్రయాసబడి ప్రయాణము చేసి వెళ్ళుట వ్యర్థమైన పనియగును. వారు ఎక్కడ ఉన్నారో, అక్కడనే యుండి దేవునికి ప్రార్ధన చేయుట మిక్కిలి ప్రయోజనకరమైన పనియగును. అంతే గాని దయ్యముతో యుద్ధము చేయుట కొరకు అచ్చటికి వెళ్ళుట భూకంపము జరుగనీయకుండా సాతానుతో పోరాడుట వాక్యాను సారమైనదికాదు.

## పెనుతుఫానుల విషయమై ఏమి తలంతుము ?

లేఖనములలో గొప్ప గాలి **తుఫానులను** గూర్చి వ్రాయబడ లేదు. అయితే బలమైన గాలులను గూర్చి చదువుదుము.

ఓడ ఎక్కి సముద్ర ప్రయాణము చేయువారు మహాజలముల మీద సంచరించుచు, వ్యాపారము చేయువారు యెహోవాకార్యములను, సముద్రములో, ఆయన చేయు అద్భుతములను చూచిరి. **ఆయన**

**సెలవియ్యగా, తుఫాను పుట్టెను**. అది దానితరంగములను పైకెత్తెను (కీర్త 107: 23-25).

అయితే ***యెహోవా సముద్రము మీద పెద్ద గాలిపుట్టింపగా*** సముద్రమందు గొప్ప **తుఫాను** రేగి ఓడ బ్రద్దలై పోవుగతి వచ్చెను (యోనా 1:4).

అటు తరువాత భూమి యొక్క నాలుగు దిక్కులలో నలుగురు దేవదూతలు నిలిచియుండి భూమి మీద నైనను సముద్రము మీదనైనను ఏచెట్టు మీద నైనను గాలి వీచకుండునట్లు భూమి యొక్క నాలుగుదిక్కుల వాయువులను పట్టుకొని యుండగా చూచితిని'' (ప్రకటన 7:1).

దేవుడు వాయువులను విసరునట్లు చేయగలడు మరియు వాయువులను ఆపుచేయగలడు.[90]

లేఖనములన్నిటిలో ఒకే ఒక్కచోట గాలి విసరునట్లు సాతాను చేసినది బైబిలంతటిలో ఒక్క చోట మాత్రమే వ్రాయబడియుండెను. అది యోబుయొక్క శ్రమల కాలములో ``గొప్ప సుడిగాలి అరణ్యమార్గముగా వచ్చి ఆ యింటి నాలుగు మూలలను కొట్టగా అది యౌవనుల మీదపడినందున వారు చనిపోయిరి'' దానిని నీకు తెలియజేయుటకు నేనొక్కడనే తప్పించుకొనివచ్చియున్నాననెను. (యోబు 1:19).

యోబు యొక్క శ్రమలు, దురదృష్టకర సంభములకన్నింటికి సాతాను కారకుడని యోబు మొదటి అధ్యాయమందు చదువుచున్నాము. దేవుని అనుమతి లేకుండా సాతాను యోబుకు గాని, వాని పిల్లలకు గాని ఏహాని చేసియుండేడి వాడు కాడని మనము మరచిపోకూడదు. గనుక పెనుగాలులు పై కూడా దేవుడు సర్వాధి కారము కలిగియున్నాడని మనము గ్రహించవలెను.

## గలిలయ సముద్రముపై పెనుగాలి

యేసు మరియు ఆయన శిష్యులు నావపై గలిలయ సముద్రముపై ప్రయాణించుచుండగా ఒక ``పెనుగాలి'' వారిని ఎదుర్కొనెను. నిశ్చయముగా సాతానే ఆ పెనుగాలిని కలుగజేసెను. తన స్వంత కుమారుడు పయనించు పడవ మీదకు దేవుడెంతమాత్రము పంపి దాని తలక్రిందులు చేయవలెనని యోచించడు. ``తనకు తానుగా వ్యతిరేకముగా పనిచేయు ఏ రాజ్యము నిలువ నేరదు.'' దేవుని కుమారుడైన యేసు మరియు ఆయన శిష్యులు ప్రయాణించుచున్న నావను తల క్రిందులు చేయుటకు దేవుడెందుకు ప్రయత్నించును?

---

[90] వాయువులు దేవుని స్వాధీనమందున్నవని చూపు యితర లేఖన భాగములు : ఆది 8:11, నిర్గమ 10:13, 19, 14:21, 15:10 సంఖ్యా 11:31, కీర్త 48:7, 78:76, 135:7, 147:18, 148:8 యెష 11:35, 27:8, యిర్మియా 10:13, 51:16, యెహె 13:11, 13, ఆమోసు 4:9,13, యోనా 4:8, హగ్గయి 2:17, తన తీర్పు కుమ్మరించుటకు గాలులను దేవుడు వాడుకొనినాడని చూపు వాక్యభాగములు .

ఇవిమంచి వాదనలే! ఒక్క క్షణమాగి ఆలోచించుదము. దేవుడు తుఫానును పంపియుండక పోతే, సాతాను పంపియుండవచ్చును. తుఫానును పంపుటకు సాతానుకు దేవుడు అనుమతినిచ్చి యుండవచ్చును. ఇదే ప్రశ్నకు ఇంకను సమాధానము లేదు. యేసును, ఆయన శిష్యులకు హానికలుగచేయు నట్లు తుఫాను పంపునట్లు సాతానుకు దేవుడెందుకు అనుమతినిచ్చెను? దీనికి జవాబు కలదా? శిష్యులకు దేవుడెమైనా నెర్పింపనుద్దేశించుచున్నాడా?

దేవుడు ఆయన శిష్యులకు విశ్వాసము గూర్చి నేర్పించుటకు పూనుకొనెను. ఆయన తన శిష్యులను పరీక్షించుచుండెను. "ఆయన అన్ని విషయములలో శోధింపబడినను పాపము లేని వాడుగా" ( హెబ్రీ 4:15). ఆలాగు దేవుడు యేసును కూడా పరీక్షించెను. తరువాత దేవుడు యేసును మహిమ పర్చుటకు కోరెను.

దేవుడు సంపూర్ణముగా ఎరిగియుండి ఇశ్రాయేలీయులను ఎఱ్ఱ సముద్రము యొక్క అంచులకు తీసికొని వెళ్ళెను. వెనుక తరుముచున్న ఫరో సేనలు - ఎదుట సముద్రము మధ్య ఇశ్రాయేలీయులు చిక్కుబడియుండిరి. అయితే దేవుడు ఇశ్రాయేలీయులను ***విడిపించుటకు*** పూనుకొనుచుండుట లేదా? వారు హతమార్చబడుటకు నడిపించుటలో ఆయన తనకు వ్యతిరేకముగా తానేపని చేయుచున్నట్లు కనిపించుట లేదా ? "తనకుతాను వేరుపడిన రాజ్యముగా" దేవుని పని కనబడుట లేదా?

కాదు! ఇశ్రాయేలు ప్రజలను హతమార్చబడుట ఏమాత్రము దేవుని ఉద్దేశ్యం కాదు. యేసు, ఆయన శిష్యులు గలిలయ సముద్రములో ముంచబడవలెనని సాతానుకు దేవుడు అనుమతినిచ్చి గాలిని పంపలేదు.

దేవుడు గాని, సాతాను గాని తుఫానును వారంతట వారే పంపియున్నారని బైబిలు చెప్పుట లేదు. కొందరు సాతానే ఈగాలిని పంపి యున్నాడు, ఎందుకనగా యేసు గాలిని ***గద్దించెను***. గాలిని గద్దించినప్పుడు యేసు ***దేవునిని*** గద్దించలేదు. యేసు కేవలము గాలిని మాత్రమే గద్దించెను. తండ్రి యైనదేవుడే గాలిని గద్దించియుండవచ్చును. ఆయన తన వాక్కు ద్వారా తుఫానును రేపియుండి మరలా ఆయన గాలిని గద్దించియుండును. యేసు గాలిని నిమ్మళపరచుట ద్వారా సాతానును గద్దించెననునది దానికి రుజువు కాదు.

దేనిని రుజువుచేయలేని వాక్యము మీద ఆధారపడి యుండుట సరికాదు. వాయువులను దేవుడు సర్వాధికారియై ఆయన స్వాధీనములో ఉంచుకొని యున్నాడని ఎన్నో వాక్య భాగములను చూపియున్నాను. గాలిని పంపిన ఆధిక్యత దేవునికి యిచ్చిననూ, " ఈ లోక సంబంధుడగు దేవుడుగా" సాతాను తెలియబడినప్పటికిని, వానికి వ్యక్తి గతమైన అధికారము తుఫాను గాలులను పంపు అధికారము స్వచ్ఛంధముగా లేదు. గనుక తనకు తానుగా గాలి తుఫానులను తనకిష్టము వచ్చినట్లు, ఎక్కడ బడితే అక్కడకు పంపలేదు.

గనుక గాలి తుఫాను వచ్చినప్పుడు, అవి దేవుని స్వాధీనాధికారముకు మించిరాలేవు. ఆయన వాటిని ఆపు చేయగలడు గాని ఆపుచేయకపోవచ్చును. యేసు గాలి తుఫానును గలిలయ సముద్రముపై గద్దించుట, దేవుడు తనకిష్టమైతే ఆపగలడని రుజువు చేయుచున్నవి. అయితే

దేవుడే గాలిని పంపుట లేక అనుమతించుట లో ఏదైన ఒక కారణముండియుండును. జ్ఞానయుక్తమైన జవాబు యేదనగా, ఆయన తుఫానును పంపుట లేక అనుమతించుటలో అవిధేయులైన, తిరుగు బాటు చేయు పాపాత్ములైన మనుష్యులను విపరీతము సర్వనాశనము చేయుటకు పంపు దేవుని న్యాయతీర్పు ఉగ్రతయై యుండును.

## "తుఫానులు కొన్ని పర్యాయములు క్రైస్తవులకు కూడ హానికలిగించును"

ప్రకృతి భీభత్సముల వలన బాధనొందు క్రైస్తవుల విషయమేమని ప్రశ్నించవచ్చును? తుఫాను ప్రళయం వచ్చినప్పుడు కేవలం క్రైస్తవేతరులు మాత్రమే కాక క్రైస్తవుల గృహములుకూడా నాశనం చేస్తాయి. యేసు త్యాగపూరితమైన సిలువ మరణమును బట్టి క్రైస్తవులు తప్పించబడుదురా లేక మినహాయించబడుదురా? తన స్వంత విశ్వాసి బిడ్డలకును హాని కలుగజేయునట్లు ప్రకృతి వైపరీత్యముల వెనుక దేవుడున్నాడని ఎట్లు మనము చెప్పగలము?

ఇవి కష్ట సాధ్యమైన ప్రశ్నలే. ప్రకృతి ఉపద్రవములను కేవలము సాతానే కలుగ జేయుచున్నాడను తప్పుడు సిద్ధాంతమును బట్టి జవాబు చెప్పుట కష్టమే. ప్రకృతి ఉపద్రవములను సాతానే కలుగజేసినట్లయిన యెడల ఎందు నిమిత్తము దేవుడు సాతానుకు **అనుమతి** నిచ్చి తన స్వంత విశ్వాస బిడ్డలకు హాని కలుగజేయునట్లు చేయును? ఈ సమస్యను మన మింకా నెదుర్కొనుచునే యున్నాము.

బైబిలు స్పష్టముగా తెలియజేయున దేమనగా క్రీస్తు నందున్న వారు "దేవుని ఉగ్రత క్రింద లేరు" (1 థెస్స 5:9). అయితే బైబిలు చెప్పునదేమనగా "దేవుని ఉగ్రత యింకనూ నిలిచియున్నది" అది యేసుకు విధేయులు కానివారి మీద (యోహాను 3:36). దేవుని ఉగ్రత హాని కలుగజేయును. మరి రక్షించబడిన వారు కూడా రక్షణ నొందని వారి మధ్యనే జీవించుచున్నారు గదా! కొన్ని పర్యాయములు హాని సంభవించుట రక్షణ నొందని అవిధేయుల వలన కలిగినను రక్షింప బడినవారు వారి మధ్యనుండుట వలన వారు కూడా హాని నొందుదురు.

నిర్గమ కాండపు దినములలో ఒకే ప్రదేశములో ఇశ్రాయేలీయులు, ఐగుప్తీయులు కలసి జీవించుచుండిరి. అయితే దేవుని తీర్పు ఉగ్రత ఐగుప్తీయుల మీదికి హాని చేయుటకు తెగుళ్ళు పంపబడినప్పుడు అవి ఇశ్రాయేలీయులకు హాని చేయలేదు ( నిర్గ 8:22-23; 9:3-7; 24-26, 12 : 23). "ఐగుప్తీయులతో" (క్రైస్తవేతరులతో) ప్రక్క ప్రక్కనే పనిచేయుచుండగా దేవుడు ఉపద్రవములను పంపినప్పుడు ఏలాగు మనము తప్పించుకొనగలము?

**తప్పించుకొనుట** అనునది నిస్సందేహము మూలపదమై ఈ భాగములో ప్రశ్నకు సమాధానమై యున్నది. ఈ భూమిని జలప్రళయముతో దేవుడు ముంచినప్పుడు నోవహును, దేవుని మహోగ్రత నుండి తప్పించెను. అయినప్పటికి కొన్ని యిబ్బందుల నెదుర్కొనెను. కష్టపడి ఓడను నిర్మించెను. ఒక సంవత్సరము పాటు జంతువుల దుర్వాసనలతో భరించుచు నీళ్ళపై తేలియాడు ఓడలోనుండెను. ( అయితే జలప్రళయమును పంపి నీతిమంతులైన నోవహు కుటుంబమును రక్షించిన ఘనత దేవుని కియ్యబడినే గాని సాతాను కియ్యబడలేదు. ఆది 6:17

, 2 పేతురు 2:5) సొదొమ గొమఱ్ఱాలను దేవుడు నాశనముచేసినప్పుడు లోతు తప్పించబడెను. అతడు తనకు కలిగిన వాటినన్నిటిని అగ్నిగంధకముల వలన నాశనము చేయబడి పొగొట్టు కొనెను. దుర్మార్గులైన మనుష్యుల మీది తీర్పు ఉగ్రతలో నీతిమంతుడైన లోతు కూడా నష్టపోయెను.

ఎన్నో సంవత్సరములకు ముందే యెరూషలేము దండ్ల చేత ముట్టడింపబడినప్పుడు విశ్వాసులు కొండలకు పారిపోవలెనని యేసు వారిని హెచ్చరించెను, ఎందుకనగా అవి "ప్రతిదండనదినము " అని యేసు పేర్కొనెను (లూకా 21 : 22-23). యెరూషలేము పట్టణమును రోమీయులు 70 సంవత్సరములో ముట్టడించుట నిశ్చయముగా దేవుని ఉగ్రత తీర్పు ఉద్దేశ్యమని గ్రహించవలసియున్నది. క్రైస్తవులు క్రీస్తు హెచ్చరిక గ్రహించి వారి జీవితములను అచ్చట నుండి పారిపోయి కాపాడుకొనగలిగిరి. అయితే వారికి కలిగిన దంతటిని యెరూషలేము నాశనములో వారు పొగొట్టుకొనిరి.

ఈపై మూడు ఉదాహరణలలో, దుర్మార్గులైనవారి మీద దేవుని ఉగ్రత తీర్పు చూపించబడినప్పుడు దేవుని బిడ్డలైన వారు కూడ నష్టము, హానిపొందుదురు. క్రైస్తవలకు కూడా ప్రకృతి ఉపద్రవముల వలన హనినష్టము కలిగినప్పుడు దీని అంతటికి దేవుడే భాధ్యత వహించవలయుననెడి తలంపు లోనికి దుముకరాదు.

## మనమిప్పుడు చేయవలసినదేమి?

ఎల్లప్పుడు దేవుని ఉగ్రతను ఎదుర్కొంటున్న శపితమైన ఈ లోకం లో మనం ఉంటున్నాం. "సమస్త భక్తి హీనత మీదను, దుర్నీతి పరుల మీదను పరలోకము నుండి దేవుని ఉగ్రత బయలుపరచబడియున్నది" (బయలు పరచబడబోవుచున్నది కాదు) అని పౌలు రోమా1:18 లో వ్రాసియున్నాడు. దుర్మార్గతతో నిండిన దేవుని చేత శపించబడిన లోకములో వారి మధ్య జీవించు మనము దేవుని క్రోధము యొక్క ప్రభావము నుండి తప్పించుకొనలేము. ఆ ఉగ్రత కేవలము మన నిమిత్తము వచ్చినది కానప్పటికిని కొద్దిగానో, ఎక్కువగానో దాని పర్యవసానముల నుండి మనము తప్పించుకొన లేము.

ఇప్పుడు విషయమంత ఎరిగి మనము ఏమి చేయుదుము? మొదట మనము దేవుని యందు విశ్వాసము, నమ్మిక కలిగి యుండవలయును. యిర్మీయా వ్రాసినట్లు

> యెహోవాను నమ్ముకొను వాడు ధన్యుడు, యెహోవా వానికి ఆశ్రయముగా నుండును. వాడు జలముల యొద్ద నాటబడిన చెట్టువలెనుండును. అది కాలువల ఓరను దాని వేళ్ళు తన్నును; వెట్ట కలిగిననూ దానికి భయపడదు: దాని ఆకుపచ్చగా నుండును. వర్షము లేని సంవత్సరమున చింతనొందదు, కాపుమానదు (యిర్మీయా 17 :7-8).

యెహోవా యందు నమ్మిక ఉంచువారు కరవు అను దానిని ఎన్నడు ఎదుర్కొనరని యిర్మీయా చెప్పి యుండుట లేదు. అత్యధిక వేడిమి మరియు కరవు వచ్చినప్పుడు యెహోవా

యందు నమ్మిక ఉంచువారు ప్రవాహ జలముల ఒడ్డున నాటబడిన చెట్టు యొక్క వేరుల వలన అతడెప్పుడును పచ్చగా ఉండును. తన చుట్టు ఉన్న ప్రపంచము ఆకలి దప్పులతో అలమటించుచు ఉన్నను, అతనికి కావలసిన వన్నియు వేరొక వైపు నుండి సరఫరా చేయబడును. ఇశ్రాయేలులో కరవు వచ్చినప్పుడు దేవుడు ఏలియాను కాకులతో పోషించిన సంగతి జ్ఞాపకమునకు వస్తున్నది (1రాజులు 17:1-6). దావీదు నీతిమంతులను గూర్చి వ్రాయుచు, " కరవు దినములలో వారు సమృద్ధి కలిగి యుందురు " అని వ్రాసెను (కీర్తన 37 : 19).

కరవులు సాతాను వలన కలుగుచేయబడుచుండుట లేదా ? లేదు గాని వాక్యాను సారముగా మాత్రము కాదు. దేవుడు ఎల్లప్పుడును బాధ్యత వహించువారై యున్నారు. కరవును గూర్చి మాట్లాడనప్పుడెల్ల దుర్మార్గులైన ప్రజల మీద వారు దుష్టత్వమును బట్టి వచ్చు ఫలితముగా దేవుని ఉగ్రత వారి మీదకి వచ్చుచున్నది.

> సైన్యములకు అధిపతి యగు యెహోవా వారిని గూర్చి సెలవిచ్చునది ఏమనగా ***నేను వారిని శిక్షింపబోవుచున్నాను*** వారి యౌవనులు ఖడ్గము చేత చంపబడుదురు. ***వారి కుమారులు కుమార్తెలు క్షామము వలన చచ్చెదరు*** (యిర్మియా 11:22).
>
> సైన్యములకు అధిపతి యగు యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు- నేను వారి మీదకు ఖడ్గమును, ***క్షామమును,*** తెగులును ***పంపుచున్నాను.*** కుళ్ళి కేవలము చెడిపోయి తిన శక్యము కాని ఆ అంజూరపు పండ్లను ఒకరు పారవేయునట్లు నేను వారిని అప్పగించుచున్నాను (యిర్మియా 29:17).
>
> నరపుత్రుడా ఏ దేశమైతే విశ్వాస ఘాతకమై నా దృష్టికి పాపము చేసినదో దానికి నేను విరోధినై ***ప్రాణాధారమగు ఆహారము లేకుండా చేసి కరవు పంపించి*** మనుష్యులను పశువులను నిర్మూలము చేయుదును ( యెహెజ్కే 14:13)
>
> విస్తారముగా కావలెనని మీరు ఎదురు చూచితిరి గాని కొంచెముగా పండెను మీరు దానిని ఇంటికి తేగా నేను దానిని చెదర గొట్టితిని ఎందు చేతనని యెహోవా అడుగుచున్నాడు నా మందిరము పాడై యుండగా మీ రందరు మీ యిండ్లు కట్టుకొనుటకు త్వరపడుట చేతనే గదా, కాబట్టి మిమ్మును బట్టి ఆకాశపు మంచు కురవక యున్నది. భూమి పండక యున్నది. నేను భూమికిని పర్వతములకును ***అనావృష్టి కలుగజేసి*** ధాన్యము విషయములోను ద్రాక్షా రసము విషయములోను, తైలము విషయములోను భూమి ఫలించు సమస్త విషయములోను మనుష్యుల విషయములోను, పశువుల విషయములోను చేతి పనులన్నిటి విషయములోను క్షామము పుట్టించి

యున్నాను (హగ్గయి 1:9-11).

ఈ పై ఉదాహరణములను మనము చదువుచుండగా ఇశ్రాయేలు ప్రజలు వారి పాప కారణములను బట్టియే కరవు వారి మీదికి వచ్చుయున్నది అని వారు నిందింపబడిరి, అయినను కరవు పంపు బాధ్యత దేవుడు వహించవలసి యున్నాడు.[91]

దుష్టులైన ప్రజల మీదకు దేవుడు కరవును పంపినప్పుడు ఒకవేళ అట్టి ప్రజల మధ్య మనము కూడా నివసించుచున్నప్పుడు దేవుడు మన అవసరతలకు ఆయన సహాయము చేయునని మనము నమ్మవలెను. క్రీస్తు ప్రేమ నుండి కరవు మనలను వేరు చేయనేరదని పౌలు వ్రాసెను: "క్రీస్తు ప్రేమ నుండి మనలను ఎడబాపు వాడెవడు ? శ్రమయైనను, బాధయైనను హింసయైనను, ***కరవైనను*** వస్త్ర హీనత యైనను ఉపద్రవమైనను ఖడ్గమైనను మనలను ఎడబాపునా?" (రోమా 8 :35). క్రైస్తవులు ఎంత మాత్రమును కరవును ఎదుర్కొనరని పౌలు చెప్పి యుండలేదు. దేవుని వాక్యమును ఒక విద్యార్థి వలెచదివి అర్థము చేసుకొనిన పౌలు కరువు దుర్మార్గులైన మనుష్యులను శిక్షించుటకు దేవుని తీర్పుగా వారి మీదికి పంపబడినప్పుడు క్రైస్తవులు కూడా వారి మధ్య ఉండుటవలన వారు కూడా దాని దుష్ట ప్రభావము అనుభవించవలసి వచ్చును అన్న భావంతో చెప్పాడు.

## విధేయత మరియు జ్ఞానము

ఈ లోకము మీదికి వచ్చు దేవుని ఉగ్రత సంబంధమైన ఉపద్రవములను తప్పించుకొనుటకు మనము దేవుడను గ్రహించు జ్ఞానమును దేవుని యెడల విధేయతను కలిగి యుండుట ద్వారా తప్పించు కొనగలము. నోవహు ఓడను నిర్మాణము చేసుకొనవలసి వచ్చినది. లోతు సమీపమునుండు కొండలకు పారిపోవలసి వచ్చినది. యెరూషలేము లోని క్రైస్తవులు పట్టణమును విడిచి పారిపోవలసి వచ్చినది. ఈ మూడు సంఘటనలలో దేవుని బిడ్డలు దేవుని ఆజ్ఞకు విధేయులై దుష్టుల మీదకు దేవుడు పంపు ఉగ్రత నుండి తప్పించ కొనవలసి యున్నది.

తుఫానులు తరచుగా వచ్చు ప్రాంతములో ఒక వేళ నేను నివసించుచున్నప్పుడు నేను బహు బలముగా పునాది వేయబడిన దృడమైన మంచి భవనము కట్టుకొని యుందును లేక అతి చౌకబారు సామగ్రితో బహు బలహీనమైన గృహమును కట్టుకుందునా! క్రైస్తవులమైన మనము మనకేమి సంభవించునో దాని విషయమై మనము ఎక్కువగా ప్రార్థన చేసి దేవుని చిత్తమును తెలుసుకొనవలసి యున్నాము. ప్రభువైన యేసుకు మనము చేసిన వాగ్దాన మేమనగా "సంభవింపబోవు సంగతులను ఆయన మీకు బయలు పరచును" (యోహాను 16:13). ఆ విధముగా ఈ లోకము మీద రాబోవు దేవుని ఉగ్రత నుండి మనము తప్పించుకొనవచ్చును.

---

[91] దేవుడు కరవులను కలుగ జేయును అనుటకు అదనపు వాక్య భాగములు ( ద్వితీ 32 : 23-24, 2 సమూ 21:1, 24:12-13, 2 రాజులు 8:1, కీర్తన 105:16, యెషయా 14:30, యిర్మి 14:12, 15-16, 16:3-4, 24:10, 27:8, 34:17, 42:17, 44:12-13 యెహెజ్కేలు 5:12, 16-17, 6:12, 12:16, 14:21, 36:29, ప్రకటన 6:8, 18:8) నీతి మంతుల మీదను అనీతి మంతుల మీదను వర్షము కురిపించు వారు దేవుడే అని యేసు చెప్పెను ( మత్తయి 5:45). దేవుడు వర్షమును తన ఆధీనములో ఉంచుకొనెను.

అపొ.కా 11వ అధ్యాయములో అగబు అను ఒక ప్రవక్త ప్రవచించి రాబోవుచున్న అతి భయంకరమైన కరవును గూర్చి యూదయలో సంభవించునని ప్రవచించి యుండెను. కనుక అక్కడ నివసించు క్రైస్తవుల సహాయార్థమై పౌలు బర్నాబా కొంత సొమ్మును పోగుచేసి వారి సహాయార్థము పంపిరి (అపొ.కా 11:28-30).

అటువంటి పరిస్థితులు ఇప్పుడు మరలా సంభవించునా? నిస్సందేహముగా జరుగును. పరిశుద్ధాత్మ నాటికిని, నేటికిని మార్పులేని వారై యున్నాడు. అలాగు ననే దేవుని ప్రేమ ఏ మాత్రమును సన్నగిల్లి లేదు. పరిశుద్ధాత్మ యొక్క ఈ కృపావరములను గూర్చి అనేకులు అంగీకరించు స్థితిలో లేకున్నను దేవుని యొద్ద నుండి వచ్చు అతి శ్రేష్టమైన ఈ వరములను ('ఆత్మను ఆర్పకుడి' 1 థెస్స 5:19) మనము పోగొట్టుకొనకుండా ఉండవలెను.

థేమాస్ సెకారియన్ అనెడి వాణిజ్య వేతల సంపూర్ణ సువార్త సహవాసము యొక్క వ్యవస్థాపక అధ్యక్షుడు తన స్వీయ చరిత్ర వ్రాయుచు ఏ మాత్రము విద్య లేని ఒక బాల ప్రవక్త ఆర్మేనియాలోని క్రైస్తవులకు 1800 సం॥లో ప్రవచించి ఈలాగు చెప్పెను. రాబోవు ఒక మహా విపత్తును గూర్చి అతడు ప్రజలను హెచ్చరించెను. దాని పర్యాయవ సానముగా అనేక మంది పెంతుకొస్తు క్రైస్తవులు ఇటువంటి మానవాతీత ప్రత్యక్షతలను నమ్ముచుండిన వారు ఆ దేశము విడిచి పారిపోయిరి సెకారియన్ యొక్క సొంత తాత అవ్వ మున్నగు వారు కూడా పారిపోయిరి. అటు పిమ్మట తరుష్యులు ఆర్మేనియును ముట్టడించి సుమారు 10 లక్షల మంది ఆర్మేనియలను హతము చేసిరి. దేవుని హెచ్చరికను గైకొనిన కొందరు క్రైస్తవులు కూడా అలాగుననే నశించిరి.

మనము పరిశుద్ధాత్మ కార్యమునకు మన : పూర్వకముగా సమ్మతించి యుండవలను. మరియు మనము దేవునికి విధేయులమై యుండవలెను. అట్లు కాని యెడల దైవోగ్రతలో కొంత పాలు మనము కూడా అనుభవింపవలసి వచ్చును. ఒక సారి ఎలీషా ఒక స్త్రీ ని హెచ్చరించెను. ఒకనాడు ఎలీషా తాను బ్రదికించిన బిడ్డకు తల్లియైన ఆమెను పిలిచి యెహోవా క్షామ కాలము రప్పింపబోవుచున్నాడు, ఏడు సంవత్సరములు దేశములో క్షామము కలుగునని చెప్పి - "నీవు లేచి నీవును నీ యింటి వారును ఎచ్చట ఉండుట అనుకూలమో అచ్చటికి పోవుడనగా"(2 రాజులు 8:1). ఒక వేళ ఈ స్త్రీ ఎలీషా ప్రవక్త చెప్పినట్లు చేయుకుండిన యెడల ఏమి సంభవించి యుండును?

ప్రకటన గ్రంథములో దేవుని ప్రజలకు ఒక ఆశ్చర్యకరమైన హెచ్చరికను గూర్చి మనము చదువుచున్నాము. "బాబిలోను" అను దాని నుండి వారు వెలుపలికి రావలసి యున్నారు. లేని యెడల దేవుని న్యాయ తీర్పు కింద వారు నశించెదరు.

> మరియు ఇంకొక స్వరము పరలోకము నుండి ఈలాగు చెప్పగా వింటిని, "నా ప్రజలారా, మీరు దాని పాపములలో పాలివారు కాకుండునట్లును, దాని తెగుళ్ళల్లో ఏదియు మీకు ప్రాప్తింపకుండునట్లును దాని విడిచి రండి. దాని పాపములు ఆకాశమునంటుచున్నవి, దాని నేరములను దేవుడు జ్ఞాపకము చేసుకొని

యున్నాడు... అందుచేత ఒక్క దినమునే దాని తెగుళ్ళు అనగా మరణమును, దు:ఖమును కరవును వచ్చును ; దానిని తీర్పు తీర్చుచున్న దేవుడైన ప్రభువు బలిష్ఠుడు గనుక అది అగ్ని చేత బొత్తిగా కాల్చివేయబడును (ప్రకటన 18:4-5, 8).

సారాంశముగా వాతావరణము మీదను ప్రకృతి సహజ ఉపద్రవముల మీదను దేవుడు సార్వభౌమత్వ అధికారమును కలిగియున్నాడు. బైబిలులో దేవుడు శీతోష్ణస్థితి పరిస్థితులన్నిటి పైన ప్రభువై యున్నాడు అని అనేక మార్లు చదువుచున్నాము. నోవహు దినములలో 40 రాత్రింబగళ్ళు ఆయన వర్షమును కురిపించెను. ఇశ్రాయేలీయుల శత్రువులందరి పైన అనేక తెగుళ్ళుతోను, వడగళ్ళ రాళ్ళ వానలను వారిపై కురిపించి కలుగజేసెను. యోనా ప్రయాణము చేయుచున్న ఓడ పైకి మహా గొప్ప పెను గాలులను పంపి సముద్రమును పొంగజేసెను. గలిలయ సముద్రము యొక్క తుఫాను గాలిని రేగి పడుచున్న సముద్రము గాలిని యేసు నిమ్మళింప చేసెను. ప్రభువైన యేసు చెప్పినట్లు “దేవుడు ఆకాశమునకును, భూమికిని ప్రభువై యున్నాడు” (మత్తయి 11:25). ప్రకృతి అంతటిపై దేవుని సర్వాధికారమును రుజువు పరచు కొన్ని వాక్యములు ఇక్కడ యిస్తున్నాను ( యెహోషువ 10:11, యోబు 38:22-38, యిర్మియా 5:24, 10:13, 31:35, కీర్తన 78:45-49, 105:16, 107:33-37, 135:6-7, 147:7-8, 15-18, మత్తయి 5:45, అపొ.కా.14:17).

## కొన్ని ప్రశ్నలకు జవాబులు

దేవుడు ప్రజలను తీర్పు తీర్చి వారి పైకి కరవులు, వరదలు మరియు భూకంపములు కలుగ జేయునప్పుడు మనము దేవుని ప్రతి నిధులముగా దేవుని చేత శిక్షింప బడుచున్నవారికి సహాయము చేసి వారి బాధల నుండి వారికి విడుదల కలుగ జేయుటకు, పని చేయుట యందు మనము తప్పుచేయుచున్నామా?

లేదు అది ఎంత మాత్రమును తప్పు కాదు. దేవుడు అందరిని ప్రేమించు వాడని మనము గ్రహించవలెను. ఆయన ఎవరినైతే శిక్షించుచున్నాడో వారిని కూడా ఆయన ప్రేమించు చున్నాడు. మన చెవులకది ఆశ్చర్యకరముగా వినబడవచ్చును. ఈ ప్రకృతి సహజ ఉపద్రవములు కూడ కొన్ని సార్లు దేవుని ప్రేమకు సూచనలుగా ఉన్నవి. ఇది ఏలాగు సంభవము? ఈ ప్రకృతి ఉపద్రవములు ప్రజలను ఎంతో కఠినమైన దుర్భరమైన కష్టములలోనికి పడద్రోయును గదా ! అయినప్పటికి దేవుడు పరిశుద్ధుడు గనుక ఆయన తీర్పు న్యాయమైన ఆయన ప్రేమలోనే ప్రజలకు హెచ్చరిక కలుగజేయుచున్నాడు. ఎందు కనగా అవన్నియు వారి పాపముల యొక్క దుష్ట ఫలితములే భౌతిక సంబంధమైన శ్రమలు, కష్టములు. వీటి వలన ప్రజలు మేల్కొల్పబడి రక్షకుని యొక్క అవసరం తమ కెంతయో కలిగియున్నదని వారు గ్రహింతురు. ఆ రక్షకుని సహాయము చేత వారు నిత్యాగ్ని గుండము యొక్క భయంకర మరణము నుండి తప్పించుకొనుట యందు దేవుని ప్రేమ కనబడుచున్నది.

మనుష్యులు ఇంకను ఊపిరి పీల్చుకొనుచుండగానే వారే మాత్రమును దేవుని దయకు

పాత్రులు కాకున్నను ఇప్పుడు వారు పశ్చాత్తాప పడి విరిగి నలిగిన మనస్సుతో దేవుని తట్టు తిరుగునట్లు కాలము వారికి సమీపమాయెను. మనము వారి పట్ల చూపు కనికరము దయ, సహాయ సహకారముల వలన దేవుని ఉగ్రత పాలైన వారికి దేవుని ప్రేమను కనబరచు అవకాశము మనకు కలుగుచున్నది. అయితే వారు గ్రహించి దేవుని తట్టు తిరిగిన యెడల నిత్య ఉగ్రత నుండి వారు రక్షించబడుదురు. దుర్మార్గులైన మనుష్యులు ఈ ప్రకృతి ఉపద్రవముల ద్వారా తమ కొరకు కూడా మరణించిన యేసును రక్షకునిగా అంగీకరించు అవకాశము వారికి కలుగుచున్నది.

మన జీవితములలో ప్రజలను సువార్త ప్రకటన ద్వారా వారికి దేవుని ప్రేమను తెలుపుట ఎంతో ప్రాముఖ్యమైన అంశము మన జీవితములలో మనము కలిగియున్నాము కదా. ఒక నిత్యమైన దృక్ఫదముతో ఈ ప్రకృతి సంబంధమైన ఉపద్రవములలో చిక్కుబడి బాధించు వారికి మనమిప్పుడు సహాయ పడుట వలన రాబోవు నిత్య నరకము యొక్క, అగ్ని గుండము యొక్క బాధలతో సరిపోల్చుట వలన వారు ఇప్పటి కాలపు శ్రమలు కొంత వరకు నయమని గ్రహించు కొనగలరు.

ఇట్టి భయంకర శ్రమలలో ఉన్న ప్రజలు సువార్తను విని దేవుని తట్టు తిరుగుటకు ఎక్కువ ఆసక్తి కలిగి యుందురు. ఈ విషయమైన అనేక బైబిలు వాక్య ఉదాహరణలు కలవు. తమ చుట్టు ఉన్న ప్రజలు ఇశ్రాయేలీయులను బాధించునప్పుడు దేవుని ప్రజలు బహుగా పశ్చాత్తాపపడిరి. తప్పిపోయిన కుమారుని కథ యేసు వివరించినప్పుడు అతని కష్టములే అతడు బుద్ధి తెచ్చుకొనుటకు సహాయపడినవి. ప్రకృతి సహజమైన ఉపద్రవముల యందు చిక్కు బడిన వారి ఆత్మలను దేవుని కొరకు ఒక పంట కూర్చుకొనునట్టిదిగా ఉండును.

## మనము సత్యమును ప్రకటింతుము

ఒక భూకంపము లేక ఒక పెద్ద తుఫానులు గాని వచ్చి వెళ్ళిన తరువాత బ్రద్ధలైపోయిన మనుష్యుల జీవితములు తిరిగి వారిని బలపర్చుటకు మన సందేశము వారికి ముక్కలై పోయిన జీవితములను తిరిగి ప్రోగుచేసుకొన్నట్లుండును. వారి దుర్గతి విషయమై వారు తమకెందుకు ఇట్లు సంభవించెనని ఒక వేళ వేదాంత పరముగా మనలను ప్రశ్నించినప్పుడు మనము నిజాయితితో బైబిలు ఏమి బోధించుచున్నదో దానిని వారికి తెలియపర్చవలెను. దేవుడు పరిశుద్ధుడను, న్యాయవంతుడనై యున్నాడు. మన పాపముల యొక్క దుష్ఫలితములు ఈ కష్టములో మనము అనుభవించుచున్నాము. మహా శక్తి వంతమైన దేవుడు ఈ గొప్ప ఫెను తుపానులో అతి భయంకరముగా గర్జించునప్పుడు అది కేవలము మహా గొప్ప దేవుని యొక్క కొద్ది పాటి బలప్రదర్శనమై యున్నది. తమ యిండ్లు కూలి పోవునను భూకంపపు భయము మహాగ్నిగుండములో పడద్రోయబడునప్పుడు భయము కంటే కూడా చాలా స్వల్పమైనదే. మనమందరము మన పాపముల వలన మహాగ్నిగుండములోనికి పడద్రోయబడవలసిన వారైనప్పటికి దేవుడు దయా హృదయుడును గనుక మన పాపముల విషయమై పశ్చాత్తాపపడి యేసును నమ్మి తద్వారా మనము దేవుని మహోగ్రతను తప్పించు కొనగలము.

“మనము దేవుని గూర్చి చెప్పి వారిని భయ భ్రాంతులను చేయుచున్నామా?” అని కొందరడుగుదురు. దేవుని వాక్యములో ఈ జవాబు గలదు, “యెహోవా యందు భయభక్తులు కలిగియుండుట జ్ఞానమునకు మూలము” ( సామె 1 : 7). ప్రజలు దేవునికి భయపడుతున్నంత కాలము వారేమీ నేర్చుకోలేరు.

## ప్రజలొకవేళ దేవుని యెడల కోపము ఆగ్రహము కలిగియుండిన యెడల ఏమగును?

వారికి కలుగుచున్న శ్రమలను, బాధలను బట్టి ప్రజలు దేవుని యెడల కోపము, ఆగ్రహము కలిగియుందురు. మనము వారిని నెమ్మదిగా సమాధాన పరిచి వారి హృదయములలోని గర్వము వారు చూడగలుగునట్లు చేయవలెను. వారి యెడల దేవుడు ప్రవర్తించు విధమును బట్టి వారు దేవుని చర్యల విషయమై ఫిర్యాదు చేయవచ్చును. మన పాపములను బట్టి మనము ఎప్పుడో నరకాగ్ని గుండములో పడద్రోయబడవలసిన వారమైయున్నాము. సంభవించిన దుర్గతిని బట్టి దేవునిని దూషించుటకు బదులు వారిని హెచ్చరించుటకు దేవుడు ఈ కష్టములను, బాధలను పంపియున్నాడని దేవునిని స్తుతియించవలెయును. వారు స్వార్థపరమైన మార్గములను వెంబడిస్తూ నరకాన్ని గుండములో పడుదురు. దేవుడు వారిని ఆలాగు విడిచి పెట్టుటకు వారిని వదిలి వేయుటకు ఆయనకు హక్కు కలదు. అయినప్పటికిని దేవుడు మనుష్యులను ప్రేమించి ప్రతీ దినము వారిని దుష్టమార్గములలో నుండి వెలుపలికి రమ్మని పిలుచుచున్నాడు. యాపిల్ పండ్ల చెట్లు పూత పూయుట యందును, పక్షుల పాటల ద్వారాను గొప్పవైన ఎత్తైన పర్వతముల ద్వారాను ఆకాశ మండల మందు మెరయుచున్న నక్షత్రముల ద్వారాను మెల్లగా నిశ్శబ్దముగా దేవుడు మనుష్యులను పిలుచుచున్నాడు. మనుష్యులు ఉండు మనస్సాక్షి యొక్క మెల్లని స్వరము ద్వారా కూడా దేవుడు వారిని పిలుచుచున్నాడు. క్రీస్తు శరీరము అను తన సంఘము ద్వారా దేవుడు వారిని పిలుచుచున్నాడు. తుదకు పరిశుద్ధాత్మ స్వరము ద్వారా దేవుడు వారిని పిలుచుచున్నాడు. అయినను ప్రజలు ఆయన పిలుపును పెడచెవిని పెట్టుచున్నారు.

ప్రజలను శ్రమల పాలు చేయవలెననుది దేవునికి ఉద్దేశ్యము కాదు. గాని వారు దేవుని మరచి ఆయన ప్రేమను తిరస్కరించుచున్నప్పుడు వారి మనస్సులు దేవుని వైపు తిరుగునట్లు బహు భయంకరమైన ప్రమాదములు కష్టములు, నష్టములు ద్వారా ప్రేమతోనే వారిని హెచ్చరించుచున్నాడు. తుఫానులు, భూకంపములు, వరదలు మరియు కరవులు ఇవన్నియు అత్యంత తీవ్రమైన, కఠినమైన పద్ధతుల ద్వారా వారు దేవుని వైపు తిరగవలసి యున్నారు. ఇట్టి గొప్ప ఉపద్రవముల వలన ఆయన ప్రజలలో ఉన్న గర్వము అణిచి వేసి వారిని వినయ మనస్కులగుచున్నట్లు చేయుచున్నాడు. ఈ కష్ట నష్టముల వలన వారు తమ సహజ పరిస్థితులను తెలుసుకొనగలుగుదురు.

## దేవుడు తన న్యాయ తీర్పుల విషయమై సముచిత న్యాయమును

## కనబర్చుచున్నాడా?

బైబిలు బోధన ప్రకారము మనము దేవుని వైపు నుండి ఈ లోకము యొక్క పరిస్థితులను చూచునప్పుడు అప్పుడు మనము పరిస్థితులను సరియైన విధముగా గ్రహించుకొనగలము. బైబిలు చట్ట ప్రకారము పాపము క్రింద మనుష్యులందరు, దేవుని ఉగ్రతకు పాత్రులు కావలసిన వారే అయితే దేవుడు కనికరము గలవాడు. తాము పొందుచున్న శ్రమలన్నియు తమ విషయములో అవి న్యాయబద్ధమే అని ప్రజలు అంగీకరించినప్పుడు దేవుడు బహుగా ఆత్మలో బాధపడును. మనుష్యులు తాము పొందదగిన దాని కంటే ఎక్కువైన కనికరమును, ప్రేమను పొందుదురు.

ఈ అంశమును అనుసరించియే లూకా సువార్తలోని రెండు ఉపద్రవములను గూర్చి యేసు ప్రస్తావించుచున్నాడు:

> పిలాతు గలిలయులైన కొందరి రక్తము వారి బలులతో కలిపి యుండెను. ఆ కాలమున అక్కడ నున్న కొందరు ఆ సంగతి యేసుతో చెప్పగా ఆయన వారితో ఇట్లనెను. ఈ గలిలయులు అట్టి హింసలు పొందినందున వారు గలిలయలందరి కంటే పాపులని మీరు తలంచుచున్నారా ? కారని మీతో చెప్పుచున్నాను. మీరు మారు మనస్సు పొందని యెడల మీరందరును ఆలాగునే నశింతురు మరియు సిలోయోములోని గోపురము పడి చచ్చిన ఆ పదునెనిమిది మంది, యెరూషలేములో కాపురము ఉన్నావారందరి కంటే అపరాధులని తలంచుచున్నారా కారని నేను మీతో చెప్పుచున్నాను. మీరు మారు మనస్సు పొందని యెడల మీరందరును ఆలాగే నశింతురు (లూకా 13:1-5).

పిలాతు చేతిలో హతము చేయబడిన వారు ఈలాగు చెప్పి ఉండక పోవచ్చును "పిలాతు చేతిలో నుండి దేవుడు మమ్మును రక్షింపకుండుట మా యెడల అది తీరని అన్యాయమే దేవుడు చేసెను." లేదు వారు పాపులు కనుగ వారు మరణించవలసిందే. అయితే క్రీస్తు ప్రకారము హతము చేయబడిన తమ పొరుగు వారు కంటే తాము తక్కువ_పాపులమని అనుకొనుటకు మిగతా గలిలయులకు ఆస్కారము లేదు. వారు దేవుని వద్ద నుండి ఏ మాత్రమైనను గొప్ప అనుగ్రహమును ***పొందిన*** వారని చెప్పుటకు వీలు లేదు.

క్రీస్తు సందేశము చాలా స్పష్టమైనది: "మీరందరూ పాపులే పాపమునకు దాని దుష్పరిమాణములు బహు తీవ్రతమైనవి. ఇప్పుడు మీరు జీవించుచున్నది కేవలము దేవుని అనుగ్రహమును బట్టియే అందుచేత అతి శీఘ్రముగా మీరందరూ మారు మనస్సు పొందిన యెడల మీకు మేలు"

దేవుని దయను గూర్చిన ఒక ఉపమానమును చెప్పి యేసు ఈ వృత్తాంతమును ముగించెను:

> మరియు ఆయన వారితో ఈ ఉపమానమును చెప్పెను. ఒక మనుష్యుని ద్రాక్ష తోటలో అంజూరపు చెట్టొకటి నాటబడి యుండెను. అతడు దాని పండ్లు వెతక వచ్చినప్పుడు ఏమియు దొరకలేదు. గనుక అతడు ఇదిగో మూడేండ్ల నుండి నేను ఈ అంజూరపు చెట్టున పండ్లు వెదక వచ్చుచున్నాను గాని ఏమియు దొరక లేదు. దీనిని నరికి వేయుము, దీని వలన ఈ భూమియు ఏల వ్యర్థము పోవలెనని ద్రాక్షతోట మాలితో చెప్పెను. అయితే వాడు. అయ్యా, నేను దాని చుట్టు త్రవ్వి ఎరువు వేయు మట్టుకు ఈ సంవత్సరము కూడ ఉండనిమ్ము అది ఫలించిన సరి, లేని యెడల నరికించివేయు మన అతనితో చెప్పెను (లూకా 13:6-9).

దేవుని యొక్క న్యాయము మరియు ఆయన దయను విపులముగా ఇందు తీరుపర్చబడి యున్నది, "నిరుపయోగమైన ఆ చెట్టును నరికివేయుము" అని దేవుని న్యాయము ఘోషించుచున్నది. అయితే దేవుని దయ బ్రతిమలాడుకొనుచు "వద్దు వద్దు అని సమృద్ధి యైన ఫలమిచ్చునట్లు దానికి ఇంకొంత కాలము గడువు ఇమ్ము" అని బ్రతిమాలుకొనుచున్నది. క్రీస్తు నందు లేని ప్రతివ్యక్తి ఆ వృక్షము వలనే ఉన్నాడు.

## తుఫానులను, వరదలను మనము కూడా గద్దింప గలమా?

ప్రకృతి ఉపద్రవములను గూర్చి ఒక చివరి ప్రశ్న: మనకు చాలినంత విశ్వాసముంటే ప్రకృతి ఉపద్రవములు జరుగకుండా మనము వాటిని గద్దింప గలమా?

విశ్వాసము కలిగియుండుట అనగా బయలు పర్చబడిన దేవుని చిత్తమును నమ్మటం అందుచేత దేవుని వాక్యము మీదనే ఆధారపడవలెయును అలా నమ్మనిచో అది విశ్వాసము అనిపించుకోదు. అది కేవలము నిరీక్షణ లేక మన సొంత ఆశ కావచ్చును. తుఫానులను మనము గద్దించి వాటిని నిమ్మళ పర్చుటకు దేవుడు మనకు వాగ్దాన మిచ్చినట్లు బైబిలులో ఎక్కడను కానరాదు. అందుచేత అలాగు చేయుటకు ఏ మనుష్యునికి విశ్వాసము కలిగియుండ నేరదు. అయితే దేవుని సార్వభౌమత్వ అధికారము ఎవరికైన అట్టి విశ్వాసమును అనుగ్రహింపగలదు.

పై విషయము మరింత వివరముగా చూచెదము. ఒక తుఫానును ఒక మనుష్యుడు గద్దించు ఒకే ఒక మార్గము భౌగోళికముగా ఒక ప్రత్యేక ప్రదేశమును ఆ తుఫాను తాకుట దేవుని చిత్తము కాని యెడల అతడు విశ్వాసముతో దానిని ఆపవచ్చును లేఖన వాక్యములలో మనము నేర్చుకొనినట్లు వాయువులను దేవుడు తన స్వాధీనములో ఉంచుకొని యున్నాడు. అందుచేత ఫెనుతుఫాను గాలులు వచ్చుట దేవుని బాధ్యతలోని విషయము ఆ తుఫాను సంభవించవలెనని దేవుడు నియమించిన యెడల ఏ ఒక్క వ్యక్తియైన తన విశ్వాసబలముతో దానిని ఆపజాలడు. ఆ తుఫాను విషయములలో ఒక వేళ దేవుడు తన మనస్సును మార్చుకుంటే ఈ తుఫానును ఆపివేయుటకు, ఆ వ్యక్తికి మినహాయించబడిన అధికారము లభించును. ఎవరైన ఒకరు  ఆ తుఫాను సంభవించకుండునట్లు బహుగా ప్రార్థించిన యెడల ఒక వేళ

దేవుడు దయ చూపించును, లేదా ఏ ప్రజలనైతే దేవుడు శిక్షింపనున్నాడో ఆ ప్రజలు పశ్చాత్తప పడి మారు మనస్సు పొందిన యెడల దానికి జవాబుగా ఆ ఉపద్రవము తప్పించబడవచ్చును. యోనా ప్రకటన వలన మారు మనస్సు పొందిన నీనెవే ప్రజలు దేవుని ఉగ్రత ఉపద్రవము నుండి తప్పించబడిరి. ఒక వేళ దేవుడు తన మనస్సును మార్చుకొనిన యెడల ఆ తుఫానును గద్దించి నిమ్మళపరచునంత విశ్వాసము వారికి లేని యెడల దేవుడు తన మనస్సును మార్చుకొన్నాడు అను సంగతి ఒకవేళ అతడు గ్రహించుకొని ఆ తుఫానును నిలిపి వేయమని దేవుడు అతని కోరిన యెడల అప్పుడు ఆ తుఫానును గద్దించి దానిని నిమ్మళ పరచగలడు.

మహాగొప్ప పెను తుఫానులను గద్దించి ఆ గొప్ప గాలిని నిమ్మళపరచిన ఒకే ఒక వ్యక్తి యేసు మాత్రమే. మనము ఆలాగు గద్దించి తుఫానులను నిమ్మళ పరచు శక్తి ఒక "విశ్వాస వరము"గా దేవుడు మనకు ఇచ్చిన యెడల మనము ఆలాగు చేయగలము. 1 కొరింథీ 12:7-11 వచనములో ఆత్మ బలమును గూర్చి వివరింపబడినది ఆ వరములన్నిటిలో విశ్వాస వరము అనునది మన ఇష్టాను సారముగా ఉపయోగించుకొనెడెది మాత్రము కాదు. దేవుని ఆత్మ యొక్క ఇష్టము చొప్పుననే దానిని ఉపయోగము చేయవలెను ( 1 కొరింథీ 12 : 11). అందుచేత ప్రత్యేకమైన విశ్వాస వరము దేవుడు నీకు అనుగ్రహిస్తే రాబోవుచున్న పెను తుఫానును నీవు విశ్వాసమందు నిలిచి యున్న యెడల దాని మార్గమందు నీవు నిలిచి ఉండవు. ఆ మార్గము నుండి నీవు ప్రక్కకు తప్పించు కొందువు. దేవుని ప్రత్యేక కాపుదల కొరకు నీవు ప్రార్ధన చేయుట మంచిది. ఆలాగుననే ఏ ప్రజలనైతే దేవుడు న్యాయ తీర్పు విధించి శిక్షింప బోవుచున్నాడో వారి పట్ల దయచూపవలెనని దేవునికి ప్రార్ధన చేయుచు వారు వారి ప్రాణములు రక్షింప బడి వారు మారు మనస్సు పొందుటకు వారు సమయము ఇవ్వవలెనని విజ్ఞాపన ప్రార్ధన చేయవలెను.

పౌలు రోమా పట్టణమునకు ఓడ మీద ప్రయాణము చేయుచుండగా గొప్ప పెనుగాలులు రెండు వారముల పాటు ఆ నావను కొట్టుకొను పోవునట్లు చేస్తుండినను పౌలు ఆ తుఫానును గద్దింపలేదు (అపొ.కా 27:14-44). అతడు ఆ పెనుగాలులను గద్దించక పోవుటకు కారణము అది దేవుని చిత్తములో లేదు గనుక దానిని చేయలేదు. అయితే ఆ ఓడలో ఉన్నవారి అందరి ప్రాణములను దేవుడు రక్షించెను. ఓడ బ్రద్ధలైపోయినను అందులోని 276 ప్రయాణికులను దేవుడు బ్రదుకనిచ్చెను (అపొ॥కా 27:24, 34, 44). వారి పట్ల దయ చూపవలెనని పౌలు వారి విషయమై బహుశా ప్రార్ధించెను కనుక వారి ప్రాణములు రక్షించబడెను.

